


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 211 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 6 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :211 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 6 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

- నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో 100 రోజుల కార్యాచరణ
- ఏప్రిల్ 6 నుంచి జులై 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం
- 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు
- అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యం
- ప్రజల భాగస్వామ్యంతో కరవు రహిత రాష్ట్రంగా మార్చడమే ధ్యేయం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, రాబోయే 100 రోజుల ప్రణాళికపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభ సూచికగా, సీఎం చంద్రబాబు రేపు (ఏప్రిల్ 6) తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికిలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**100 రోజుల కార్యాచరణ.. సాగునీటి సంఘాలకు కీలక బాధ్యతలు**

నీటి భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులను భాగస్వాములను చేస్తూ వారికి కీలక బాధ్యతలు అప్పగించారు. "ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకోవాలి, ప్రతి బొట్టును

- మిగతా 2లో



## జగన్ దీనికేమని సమాధానం చెబుతారు?

- అమరావతి నిర్మాణ ఖర్చుపై సీఎం జగన్ అబద్ధాలు చెబుతున్నారని కన్నా ఆరోపణ
- రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి చ.అడుగుకు రూ.35,714 ఖర్చు చేశారని విమర్శ
- అమరావతి నిర్మాణానికి అయ్యేది చ.అడుగుకు రూ.6,985 మాత్రమేనని వెల్లడి
- సొంత విలాసాల కోసం జగన్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణ
- తెలంగాణ సచివాలయం, పార్లమెంటు భవనాలతో నిర్మాణ వ్యయాన్ని పోల్చిన కన్నా

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ పై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధాని నిర్మాణ వ్యయంపై జగన్ ఉద్దేశపూర్వకంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. విశాఖపట్నంలోని రుషికొండపై నిర్మించిన ప్యాలెస్

- మిగతా 2లో



## జగన్ పేరు కూడా అలాంటిదే

- జగన్ పేరు శుభకార్యాల్లో పలకని అపశకునంలా మారిందని మంత్రి ఎద్దేవా
- అమరావతిని దెబ్బతీసి జగన్ చారిత్రక తప్పిదం చేశారని తీవ్ర విమర్శ
- అమరావతి అనేది లక్షల కోట్ల రాబడినిచ్చే సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్ అని వెల్లడి
- కూటమి పాలనలో రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా అభివృద్ధి చేస్తున్నామని స్పష్టీకరణ
- అబద్ధాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం మానుకోవాలని జగన్‌కు హితవు

- మిగతా 2లో

## ఇది జగన్ కొత్త ఆలోచన కాదు.. 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు

- విజయవాడ-గుంటూరు-మచిలీపట్నం గ్రోత్ కారిడార్ జగన్ కొత్త ఆలోచన కాదన్న పట్టాభి
- చంద్రబాబు 2015లోనే 8,350 చ.కి.మీ.లతో సీఆర్డీఏను ఏర్పాటు చేశారని వెల్లడి
- సీఆర్డీఏను రద్దు చేయాలని చూసిన జగన్ ఇప్పుడు ప్రేమ చూపడం విడ్డూరమన్న టీడీపీ
- బిల్లుకు, తీర్మానానికి తేడా తెలియకుండా వైసీపీ గందరగోళం సృష్టిస్తోందని ఆరోపణ
- పార్లమెంటు చేసిన చట్టాన్ని రాష్ట్రం మార్చలేదని, అమరావతి ఆగదని స్పష్టీకరణ

- మిగతా 2లో



## సన్‌రైజ్ హాస్పిటల్స్ ఎండీ కుమారుడి పెళ్లి రిసెప్షన్ కు లోకేశ్ హాజరు...

- వివాహ రిసెప్షన్‌కు హాజరైన మంత్రి నారా లోకేశ్
- విజయవాడ సన్‌రైజ్ హాస్పిటల్స్ ఎండీ తనయుడి వివాహం
- మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో జరిగిన వేడుక
- నూతన వధూవరులు సాయి శిశిర్, వైష్ణవిలకు ఆశీస్సులు

- మిగతా 2లో





## బాసరకు మహర్దశ...

### రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునరుద్ధరణ

- సోమవారం భూమిపూజ చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- శృంగేరి పీఠాధిపతుల ఆమోదంతో సిద్ధమైన మాస్టర్ ప్లాన్
- ప్రస్తుత విస్తీర్ణం కన్నా మూడు రెట్లు పెరగనున్న ఆలయ ప్రాంగణం
- వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు సౌకర్యాల కల్పనే లక్ష్యం

పెన్ పవర్ డెస్క్:దక్షిణ భారతదేశంలో ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయంగా ప్రసిద్ధి చెందిన బాసర క్షేత్రం కొత్త శోభను సంతరించుకోనుంది. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రం పునఃనిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.225 కోట్లు కేటాయించింది. ఈ బృహత్తర ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు భూమి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శకత్వంలో, ఆగమశాస్త్ర నియమాలకు అనుగుణంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు.

**శృంగేరి పీఠం మార్గదర్శకత్వంలో పనులు**


వేదవ్యాస మహర్షి స్వయంగా ఇసుకతో సరస్వతి, లక్ష్మి, కాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్ఠించారని స్థలపురాణం చెబుతోంది. ఇంతటి

- మిగతా 2లో

## హార్ముజ్ జలసంధి తెరవకపోతే

### పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే రెండూ ఒకేసారి చూస్తారు

### ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



- హార్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- తీవ్ర పరిణామాలు తప్పవంటూ సోషల్ మీడియాలో పోస్ట్
- మరో శాశ్వత యుద్ధంలోకి వెళుతున్నామని గవర్నర్ వెస్ మూర్ ఆందోళన
- ఈ యుద్ధానికి నైతిక సమర్థన లేదన్న ఆర్చ్‌బిషప్ తిమోతి బ్రోగ్లియో
- ట్రంప్ వైఖరిపై అమెరికాలో పెరుగుతున్న వ్యతిరేక స్వరాలు

- మిగతా 2లో

కడప జిల్లాలో కాలి బూడిదైన ఆర్టీసీ బస్సు...

## తప్పిన పెను ప్రమాదం

- కడప జిల్లాలో ఆర్టీసీ బస్సుకు అగ్ని ప్రమాదం
- విద్యుత్ తీగలు తగలడంతో చెలరేగిన మంటలు
- డ్రైవర్ వేగంగా స్పందించడంతో సురక్షితంగా బయటపడ్డ 21 మంది
- ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన బస్సు
- పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు

- మిగతా 2లో



## అమెరికా రెస్క్యూ ఆపరేషన్ విఫలం చేశాం... ఓ విమానం, రెండు హెలికాప్టర్లను కూల్చేశాం



- తమ గడ్డపై అమెరికా రెస్క్యూ ఆపరేషన్‌ను విఫలం చేశామన్న ఇరాన్
- ఒక రవాణా విమానం, రెండు హెలికాప్టర్లను కూల్చివేసినట్లు ప్రకటన
- ఈ ఆపరేషన్‌లో ఐదుగురు మరణించినట్లు వెల్లడించిన ఇరాన్ మీడియా
- తప్పిపోయిన పైలట్‌ను విజయవంతంగా రక్షించామన్న అమెరికా

పెన్ పవర్ డెస్క్:తమ భూభాగంలో అమెరికా చేపట్టిన ఓ రెస్క్యూ ఆపరేషన్‌ను విఫలం చేశామని ఇరాన్ ప్రకటించింది. ఈ ఆపరేషన్ సందర్భంగా ఒక సీ-130 రవాణా విమానంతో

- మిగతా 2లో

## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి...

### అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ

- భద్రాచలం సమీపంలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని వినతి
- పాలనా సౌలభ్యం, గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఈ నిర్ణయం అవసరం
- ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనం బిల్లు పెట్టాలని అభ్యర్థన

- మిగతా 2లో



## ఈసారి సరిహద్దుల్లో కాదు.. నేరుగా కోల్‌కతాపైనే అటాక్ చేస్తం

పెన్ పవర్ డెస్క్:ఇస్లామాబాద్: ఇండియాపై నిత్యం విషం చిమ్మే పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈసారి భారత్ తమపై ఏదైనా దాడి చేస్తే

- మిగతా 2లో



# నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

- మొదటి పేజి తరువాయి
సంరక్షించుకోవాలి, భూగర్భ జలాలను పెంచాలి" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేసి సాగునీటి సంఘాలకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. నీటి భద్రతను సాధిస్తే మిగిలిన అన్ని రంగాల్లో అభివృద్ధి దానంతట అదే సాధ్యమవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

### పక్కా ప్రణాళికతో పనులు.. జులై 14 డెడ్‌లైన్

ఈ 100 రోజుల కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో అమలు చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన షెడ్యూల్‌ను ప్రకటించింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రణాళికను రూపొందించారు.

ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 వరకు: చేపట్టాల్సిన పనుల గుర్తింపు.

ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 20 వరకు: గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతుల మంజూరు.

ఏప్రిల్ 21 నుంచి జూలై 9 వరకు: క్షేత్రస్థాయిలో పనుల అమలు.

జూలై 10 నుంచి జూలై 14 వరకు: పూర్తి చేసిన పనులపై నివేదికల సమర్పణ.

ఈ షెడ్యూల్ ప్రకారం 'మిషన్ అప్రోచ్'తో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సీఎం అధికారులకు, సాగునీటి సంఘాల సభ్యులకు సూచించారు.

### అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో.. భూగర్భ జలాల పెంపే లక్ష్యం

నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపులో అన్నమయ్య జిల్లా సాధించిన ప్రగతిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. 'జలధార' పేరుతో ఆ జిల్లాలో చేపట్టిన చర్యలు అద్భుత ఫలితాలనిచ్చాయని, స్థానిక జలవనరులను వినియోగించుకుని, చెరువులను నింపి భూగర్భ జలాలను గణనీయంగా పెంచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

ప్రస్తుతం రాష్ట్రంలో సగటున 8.7 మీటర్ల లోతున ఉన్న భూగర్భ జలాలను, కనీసం 1.5 మీటర్ల మేర పైకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. వేసవికి ముందు 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల లోతులోనే భూగర్భ జలాలు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

### పూడికతీత నుంచి వాటర్ బడ్జెట్ వరకు.. చేయాల్సిన పనులివే

ఈ 100 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫీడర్ ఛానెల్లను శుభ్రం చేయడం, చెరువులు, కాల్వల్లో పూడిక తీయడం, గుర్రపు డెక్కను తొలగించడం వంటి పనులను వెంటనే చేపట్టాలన్నారు. దీనివల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, వరద ముంపును కూడా అరికట్టవచ్చని తెలిపారు. అవసరమైన చోట చెక్ డ్యాంలకు మరమ్మతులు చేయడం, కొత్త నిర్మాణాలు చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా, ప్రతి సాగునీటి సంఘం తమ పరిధిలో 'వాటర్ బడ్జెట్' తయారు చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యత, అవసరాలపై స్పష్టమైన అంచనాతో ముందుకు సాగాలన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని కోరారు.

### కరవు రహిత రాష్ట్రమే ధ్యేయం.. ప్రాజెక్టుల పూర్తిపై దృష్టి

కొద్దిపాటి శ్రద్ధ పెడితే రాష్ట్రంలో నీటి సమస్యను అధిగమించి, కరవు రహిత రాష్ట్రంగా మార్చవచ్చని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందని అన్నారని, కానీ నేడు హార్టీకల్చర్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలో ప్రారంభించిన హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులతో పాటు, నేడు పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించడమే ప్రభుత్వ సంకల్పమని పునరుద్ఘాటించారు.

గతేడాది (2024 మే నుంచి 2025 మే వరకు) ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు 2.20 మీటర్ల మేర పెరిగాయని, అంటే సుమారు 200 టీఎంసీల నీటిని అదనంగా భూమిలో ఇంకించగలిగామని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ 100 రోజుల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎడిటర్ వ్యూ

### ఇది జగన్ కొత్త ఆలోచన కాదు..

## 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు

విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ప్రాంతాలను కలుపుతూ 'మావిగన్' పేరిట గ్రోత్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నేత, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రంగా స్పందించారు. జగన్ ఇప్పుడు చెబుతున్నది కొత్త ఆలోచన కాదని, 11 సంవత్సరాల క్రితమే నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఈ ప్రణాళికకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తమకు ఎవరూ అభివృద్ధి పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని, ఏ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేయాలో చంద్రబాబుకు బాగా తెలుసని పట్టాభి వ్యాఖ్యానించారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

### 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు విజన్

2014లో రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రచించారని పట్టాభి గుర్తుచేశారు. ఇందులో భాగంగానే 2015లో అమరావతిని రాజధానిగా ప్రకటించి, క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఆర్డీఏ)ను ఏర్పాటు చేశారని తెలిపారు. దాదాపు 8,350 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో సీఆర్డీఏను ఏర్పాటు చేసినట్లు వివరించారు. మచిలీపట్నం సమీపంలోని మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాల నుంచి గుంటూరు దాటి ఎడ్లపాడు వరకు సీఆర్డీఏ పరిధి విస్తరించి ఉందని, ఈ మ్యాప్ చూస్తే చంద్రబాబు దార్శనికత ఏమిటో అర్థమవుతుందని అన్నారు. "ఇప్పుడు జగన్ గారు చెబుతున్న గ్రోత్ కారిడార్ ఆలోచన 2015 సెప్టెంబర్ 22న జారీ చేసిన జీవో నంబర్ 207లోనే ఉంది. మచిలీపట్నం నుంచి ఎడ్లపాడు వరకు ఉన్న ప్రాంతమంతా అభివృద్ధి చేయాలనేది చంద్రబాబు నాటి ప్రణాళిక" అని పట్టాభి పేర్కొన్నారు.

### సీఆర్డీఏను రద్దు చేయాలని చూసింది మీరు కాదా?

ఈ ప్రాంతంపై ఇప్పుడు కొత్తగా ప్రేమ చూపిస్తున్న జగన్మోహన్ రెడ్డి, 2020లో ఇదే సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేసేందుకు ఎందుకు ప్రయత్నించారని పట్టాభి ప్రశ్నించారు. మూడు రాజధానుల పేరుతో ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలని చూసింది నిజం కాదా అని నిలదీశారు. "ఒకవైపు హైదరాబాద్‌లో హెచ్ఎండీఏ, ఔటర్ రింగ్ రోడ్డుతో చంద్రబాబు ఎలా అభివృద్ధి చేశారో అందరికీ తెలుసు. అదే తరహా విజన్‌తో ఏపీలో సీఆర్డీఏను ఏర్పాటు చేస్తే, దాన్ని నాశనం చేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఇప్పుడు ఓటమి తర్వాత మళ్లీ ఈ ప్రాంతంపై ప్రేమ నటిస్తున్నారు" అని ఆయన విమర్శించారు.

### బిల్లు వేరు.. తీర్మానం వేరు

అమరావతి రాజధానిపై అసెంబ్లీలో తీర్మానం చేసి కౌన్సిల్‌కు ఎందుకు పంపలేదని వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పట్టాభి ఆరోపించారు. బిల్లుకు, తీర్మానానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. "బిల్లు అనేది చట్టరూపం దాల్చాలంటే ఉభయ సభల ఆమోదం తప్పనిసరి. కానీ, తీర్మానం (రెజల్యూషన్) అనేది కేవలం ఒక అభిప్రాయాన్ని వ్యక్తపరచడం కోసం చేసేది. కేంద్ర ప్రభుత్వం ఏపీ అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి పంపమని కోరింది. అందుకే అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. ఆ తర్వాత కేంద్రం పార్లమెంటులో బిల్లు పెట్టి ఉభయ సభల్లో ఆమోదింపజేసింది. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన మూడు రాజధానుల అంశం 'బిల్లు' కాబట్టి కౌన్సిల్‌కు వెళ్లింది. కానీ ఇది కేవలం 'తీర్మానం' మాత్రమే," అని ఆయన స్పష్టం చేశారు.

### పార్లమెంటు చట్టాన్ని రాష్ట్రం మార్చలేదు

జగన్మోహన్ రెడ్డి ఎన్ని మాట్లాడినా అమరావతి అభివృద్ధిని ఆపడం ఎవరివల్లా కాదని పట్టాభి అన్నారు. పార్లమెంటులో ఆమోదం పొందిన చట్టాన్ని ఒక రాష్ట్ర అసెంబ్లీ మార్చలేదన్న కనీస అవగాహన లేకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అమరావతి పనులు వేగంగా ముందుకు సాగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే సీఎం సమీక్షలు నిర్వహించి పనులకు టార్గెట్లు నిర్దేశించారని, త్వరలోనే రాజధానిలో భవనాలు వేగంగా పైకి లేస్తాయని అన్నారు.

### అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

కూటమి ప్రభుత్వం కేవలం అమరావతికే పరిమితం కాదని, ఉత్తరాంధ్ర, రాయలసీమతో సహా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని పట్టాభి తెలిపారు. ఉత్తరాంధ్రకు ఆర్సెలార్ మిట్టల్, అదానీ డేటా సెంటర్ వంటి భారీ పెట్టుబడులు వస్తున్నాయని, రాయలసీమకు పరిశ్రమలు తీసుకురావడంతో పాటు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కూడా చంద్రబాబు చిత్తశుద్ధితో ఉన్నారని చెప్పారు. నారా లోకేష్ లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని, అన్ని ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## అమెరికా రెస్క్యూ ఆపరేషన్ విఫలం చేశాం...
## ఓ విమానం, రెండు హెలికాప్టర్లను కూల్చేశాం

- మొదటి పేజి తరువాయి
పాటు రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లను కూల్చివేసినట్లు ఇరాన్ రివొల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ) సంచలన ప్రకటన చేసింది. అమెరికా చేపట్టిన ఈ చర్య పూర్తిగా విఫలమైందని ఇరాన్ సైనిక కమాండ్ పేర్కొంది. ఈ ఆపరేషన్‌లో ఐదుగురు మరణించినట్లు ఇరాన్ మీడియా తెలిపింది.అయితే, ఈ ఆపరేషన్ చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైందని, తమ పైలట్‌ను విజయవంతంగా రక్షించుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. గత శుక్రవారం ఇరాన్ కూల్చివేసిన తమ ఎఫ్-15ఈ యుద్ధ విమానంలో తప్పిపోయిన రెండో పైలట్‌ను (కల్నల్ ర్యాంక్ అధికారి) సురక్షితంగా కాపాడినట్లు ఆయన వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో ఒక్క అమెరికా సైనికుడు కూడా గాయపడలేదని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్టులో పేర్కొన్నారు.శుక్రవారం నాడు మధ్య ఇరాన్‌లో అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ యుద్ధ విమానం కూలిపోయింది. అందులోని ఇద్దరు పైలట్లలో ఒకరిని వెంటనే రక్షించగా, రెండో పైలట్ కోసం అమెరికా ప్రత్యేక దళాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే అమెరికా విమానాలను కూల్చివేశామని ఇరాన్ చెబుతోంది. ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో శత్రు విమానాలు మంటల్లో కాలిపోతున్నాయని ఇరాన్ అధికార ప్రతినిధి తెలిపారు. ఇజ్రాయెల్‌కు చెందిన ఓ డ్రోన్‌ను కూడా కూల్చివేసినట్లు ఇరాన్ ప్రకటించింది.ఈ పరస్పర విరుద్ధ ప్రకటనలతో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇదే సమయంలో మరో అమెరికా యుద్ధ విమానం ఏ-10ను కూడా కూల్చినట్లు వార్తలు వస్తుండటం గమనార్హం.

## ఈసారి సరిహద్దుల్లో కాదు..
## నేరుగా కోల్‌కతాపైనే అటాక్ చేస్తం

- మొదటి పేజి తరువాయి
తమ ప్రతిస్పందన సరిహద్దుల వరకే పరిమితం కాదని.. ఇండియా లోపలికి చొచ్చుకెళ్లి మరీ అటాక్స్ చేస్తామని ప్రగల్భాలు పలికారు. ఇండియా ఏదైనా దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి తమ టారట?గ్ట్ కోల్?కతా అవుతుందని మతిలేని మాట్లాడారు. భారతీయుల ఇళ్లలోకి చొరబడి చంపేస్తామని బలుపు కూతలు కూశాడు. ఆర్ఎస్ఎస్ క్యాంప్ లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని హెచ్చరించాడు.

భారత నిర్బంధలో ఉన్న పాకిస్థానీయులతో ఒక 'ఫాల్స్ ఫ్లాగ్' కుట్రకు ఇండియా ప్లాన్ చేస్తోందని నిరాధార ఆరోపణలు చేశాడు. సొంత దేశంలో వారే దాడి చేసుకుని ఆ నిందను ఉగ్రవాదంపై మోపుతారని ఆరోపించాడు. ఖవాజా వ్యాఖ్యలపై ఇండియన్స్ భగ్గుమంటున్నారు. ఇండియాపై దాడి తర్వాత ముందు మీ దేశ ప్రజలకు మూడు పూటలా కడుపు నిండా అన్నం పెట్టడంటూ చురకలంటిస్తున్నారు. మంత్రులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేని వారు కూడా యుద్ధాలు చేస్తామంటూ బీరాలు పలుకుతున్నారని సెటైర్లు వేస్తున్నారు. భారత్ చేతిలో ఇప్పటికే ఎన్నోసార్లు చావు దెబ్బతిన్న పాకిస్తాన్?కు బుద్ధి రావడం లేదంటూ విమర్శిస్తున్నారు. ఖవాజా కామెంట్స్ కేవలం వారిలోని భయం, నిస్సహాయతను సూచిస్తోంది. ప్రస్తుతం ఆ దేశం పశ్చిమ సరిహద్దులో ఆఫ్ఘన్ తాలిబన్లతో యుద్ధం చేస్తోంది. దేశంలోనే బలూచిస్థాన్, పంజాబ్, పాక్ ఆక్రమిత కాశ్మీర్లో ప్రజల తిరుగుబాటు తీవ్రస్థాయిలో ఉంది. వీటిని అదుపు చేయలేక, ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కలేక.. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇండియాను బూచిగా చూపిస్తోంది. ఏ దేశమైనా యుద్ధం చేయాలంటే గుండె ధైర్యంతో పాటు ఖజానాలో డబ్బు కూడా ఉండాలి. మరీ ప్రస్తుతం పాకిస్థాన్ సిట్యూవేషన్ చూస్తే కనీసం తన దేశంలోని మంత్రులకే జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉండి భారీ యుద్ధాన్ని ఎలా కొనసాగిస్తుందన్నదే అతిపెద్ద ప్రశ్న.

# జగన్ పేరు కూడా అలాంటిదే

"గ్రామాల్లో శుభకార్యాల సమయంలో అమంగళకరమైన పేర్లు పలకకూడదని ఒక సంప్రదాయం ఉంటుంది. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 'జగన్' అనే పేరు కూడా అలాంటిదే" అంటూ రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో జగన్ అనుసరించిన వైఖరి రాష్ట్రానికి తీరని నష్టం చేసిందని, ఆయనొక అభివృద్ధి నిరోధక శక్తి అని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ తన కొత్త రాజధాని ప్రతిపాదనతో రాష్ట్ర ప్రజల ముందు నవ్వులపాలయ్యారని, సొంత పార్టీ శ్రేణులే ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయని అన్నారు.

### జగన్... రాష్ట్రానికి పట్టిన చీడ

రాష్ట్రానికి రాజధాని నిర్మాణం ఒక గొప్ప సంబరం లాంటిదని, అలాంటి సమయంలో జగన్ 'కంటిలో నలుసులా', 'రాష్ట్రానికి పట్టిన చీడపీడలా' తయారయ్యారని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా అమరావతికి మద్దతు తెలిపితే, ఒక్క వైసీపీ మాత్రమే పార్లమెంటులో వాకౌట్ చేసి రాష్ట్ర ప్రయోజనాలకు గండికొట్టిందని గుర్తుచేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన రాజధాని విషయంలో జగన్ వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని విమర్శించారు. ఆయన పాలనలో రాష్ట్రం ఐదేళ్ల పాటు చీకటి రోజులను చూసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### వికేంద్రీకరణ పేరుతో చారిత్రక తప్పిదం

2019-24 మధ్య జగన్ చెప్పిన 'అభివృద్ధి వికేంద్రీకరణ' నినాదం శుద్ధ అబద్ధమని పార్థసారథి స్పష్టం చేశారు. "అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు ప్రకటించి, అధికారంలోకి రాగానే మాట మార్చారు. సూట్‌కేసు రాజకీయాలు చేస్తూ రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారు. ప్రజలు ఈ నాటకాన్ని గమనించి, మూడు రాజధానుల ఆలోచనను ఛీత్కరించి కేవలం 11 సీట్లకు పరిమితం చేశారు" అని ఎద్దేవా చేశారు.

చేసిన తప్పులను ఒప్పుకోకుండా, ప్రజల అభిప్రాయాన్ని గౌరవించకుండా తన ఆలోచనలనే రుద్దే నియంతలా జగన్ వ్యవహరించారని మండిపడ్డారు. రాజధాని పేరును 'మావిగన్'గా మార్చాలని చూడటం ఆయన 'తుగ్లక్' పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు.

### అమరావతి.. ఐదు కోట్ల మంది ఆత్మగౌరవం

విభజనతో నష్టపోయిన ఆంధ్రులకు అమరావతి ఒక ఆత్మగౌరవ ప్రతీక అని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. "ఏ నాయకుడూ చేయలేని సాహసాన్ని చంద్రబాబు చేశారు. ఆయన ఒక్క పిలుపుతో రైతులు 34,000 ఎకరాల విలువైన భూములను రాజధాని కోసం త్యాగం చేశారు. అమరావతి ఒక 'సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్'. ఈ రోజు హైదరాబాద్ తెలంగాణకు లక్షల కోట్ల ఆదాయాన్ని అందిస్తోంది. అదే స్థాయిలో అమరావతి అభివృద్ధి చెందితే, ఏటా వచ్చే 4-5 లక్షల కోట్ల ఆదాయంతో రాష్ట్రంలోని ప్రతీ మూలను అభివృద్ధి చేయవచ్చు" అని వివరించారు. అమరావతిలో పెట్టే పెట్టుబడి రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని ఆయన స్పష్టం చేశారు.

### కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

గత 20 నెలల కూటమి పాలనలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టిందని పార్థసారథి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం సాధించలేకపోయిన

వేల కోట్ల రూపాయల కేంద్ర నిధులను సాధించి ప్రజా సంక్షేమానికి వినియోగిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించి సమగ్రాభివృద్ధి చేస్తున్నామన్నారు. కర్నూలుకు కారిడార్, ప్రకాశం-నెల్లూరు జిల్లాల్లో పోర్టులు, రిఫైనరీ, విశాఖను డేటా సెంటర్, సాఫ్ట్‌వేర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

"పెట్టుబడిదారులు వసతులు, కనెక్టివిటీ ఉన్న చోటుకే వస్తారు. జగన్‌లా 'చెట్టు కింద కూర్చుని చర్చలు జరపండి' అంటే ఎవరూ రారు" అని ఆయన ఎద్దేవా చేశారు. అప్పులు తెచ్చినా, సంపద సృష్టించి వాటిని తీర్చే సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందని, జగన్ ఇప్పటికైనా అబద్ధాలు మాని వాస్తవాలు గ్రహించాలని హితవు పలికారు.

## కడప జిల్లాలో కాలి బూడిదైన ఆర్టీసీ బస్సు... తప్పిన పెను ప్రమాదం

వైఎస్ఆర్ కడప జిల్లాలో పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. ఓ ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగగా, డ్రైవర్ వేగంగా స్పందించడంతో అందులో ఉన్న 21 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన వేంపల్లి మండలం వీరన్నగట్టుపల్లి సమీపంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, కదిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 21 మంది ప్రయాణికులతో వేంపల్లి నుంచి కదిరికి బయలుదేరింది. వీరన్నగట్టుపల్లి వద్దకు రాగానే, రోడ్డుకు అడ్డంగా తక్కువ ఎత్తులో వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ తీగలు బస్సు పైభాగానికి తగిలాయి. దీంతో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగాయి. బస్సు లోపల పొగలు, మంటలు గమనించిన ప్రయాణికులు భయంతో కేకలు వేశారు.వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ బస్సును రోడ్డు పక్కన నిలిపివేశారు. ప్రయాణికులందరినీ హుటాహుటిన కిందకు దించారు. వారు దిగిన కొద్దిసేపటికే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అయితే, అప్పటికే బస్సు కాలి బూడిదైంది.

విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందకు వేలాడటమే ఈ దుర్ఘటనకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఘటనపై వేంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# బాసరకు మహర్దశ...రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునరుద్ధరణ

- మొదటి పేజి తరువాయి
ప్రాశస్త్యం ఉన్న ఆలయ అభివృద్ధి పనులను అత్యంత శ్రద్ధతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. పునఃనిర్మాణ మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు ముందు అధికారులు శృంగేరి వెళ్లి పీఠాధిపతుల ఆశీస్సులు, అనుమతులు తీసుకున్నారు. గర్భాలయం, రాజగోపురం, మాడ వీధులు, కోనేరు వంటి నిర్మాణాలపై వారి సూచనలను స్వీకరించి, వాటికి అనుగుణంగా ప్రణాళికను ఖరారు చేశారు. సంప్రదాయాలకు, భక్తుల విశ్వాసాలకు ఎలాంటి భంగం కలగకుండా పనులు జరగాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

### మూడు రెట్లు పెరగనున్న ఆలయ విస్తీర్ణం

ఏటా లక్షలాది మంది చిన్నారులకు అక్షరాభ్యాసం జరిగే ఈ క్షేత్రానికి భక్తుల రద్దీ పెరుగుతోంది. ప్రస్తుత ఆలయం ఇరుకుగా ఉండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాన్ని భారీగా విస్తరించనున్నారు. ప్రస్తుతం 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆలయ ప్రాంగణాన్ని ఏకంగా 62 వేల చదరపు అడుగులకు పెంచనున్నారు. అంటే ఆలయం మూడు రెట్లు విశాలం కానుంది. ఇందులో భాగంగా 2 వేల చదరపు అడుగుల గర్భాలయం, అర్ధమండపాన్ని 5 వేల చదరపు అడుగులకు విస్తరిస్తారు.

### శిలామయంగా... సకల సౌకర్యాలతో...

పునఃనిర్మాణంలో భాగంగా ఆలయంలోని ప్రతి నిర్మాణం శాశ్వతంగా ఉండేలా శిలలతో చేపట్టనున్నారు. ఉత్తర దిక్కున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అంతస్తుల గోపురాలు నిర్మిస్తారు. ఆలయం చుట్టూ 33 అడుగుల

వెడల్పుతో మాడ వీధులు ఏర్పాటు చేస్తారు. ఈశాన్య దిక్కున పవిత్ర కోనేరు, తూర్పున ఆధ్యాత్మిక శోభతో తోరణాలు నిర్మిస్తారు. దాదాపు 6 వేల మంది భక్తులు వేచి ఉండేలా 70 వేల చదరపు అడుగులలో క్యూ కాంప్లెక్సులు, 200 మంది ఏకకాలంలో ధ్యానం చేసుకునేందుకు ధ్యాన మందిరం, విశాలమైన వంట, భోజనశాలలు, ప్రసాద వితరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

### పుష్కరాల నాటికి భక్తులకు సౌకర్యాలు

వచ్చే ఏడాది జూన్‌లో గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. ఆ సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్యస్నానాల కోసం బాసరకు తరలివస్తారు. వారిని దృష్టిలో ఉంచుకొని ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయం నుంచి మరోవైపు వెళ్లేందుకు అండర్‌పాస్, సోలార్ రూఫ్‌టాప్‌తో కూడిన వాహనాల పార్కింగ్, ఆలయ ప్రాంగణంలో పుష్పవనం, హెల్త్ సెంటర్ వంటివి కూడా ఈ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ పనులతో బాసర క్షేత్రం దేశంలోనే ఒక అద్భుతమైన పుణ్యక్షేత్రంగా రూపుదిద్దుకోనుంది.

## హర్మ్యూజ్ జలసంధి తెరవకపోతే పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే రెండూ ఒకేసారి చూస్తారు

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. హర్మ్యూజ్ జలసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు నేరుగా, కఠినమైన హెచ్చరిక జారీ చేశారు. హర్మ్యూజ్ ను ఇప్పటికైనా తెరవకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు."ఇరాన్‌లో మంగళవారం నాడు పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే రెండూ ఒకేసారి ఉంటాయి.

అలాంటిది ఎప్పుడూ చూసి ఉండరు" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు. "హర్మ్యూజ్ జలసంధిని తెరవండి, లేదంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారు. మీరే చూస్తారు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఇరాన్ కు ట్రంప్ 48 గంటల డెడ్ లైన్ విధించిన సంగతి తెలిసిందే. అయితే, ట్రంప్ దూకుడు వైఖరిపై సొంత దేశంలోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ యుద్ధం వల్ల దేశం మరో సుదీర్ఘకాల సంక్షోభంలోకి జారుకుంటోందని మేరీల్యాండ్ గవర్నర్ వెస్ మూర్ ఆందోళన వ్యక్తం చేశారు. సీబీఎస్ న్యూస్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, "మనం ప్రమాదకరంగా మరో శాశ్వత యుద్ధంలోకి వెళుతున్నాం. అసలు మన లక్ష్యం ఏంటో, ఏ లక్ష్యం సాధిస్తే విజయం అనాలో ఎవరికీ స్పష్టత లేదు" అని అన్నారు. ఈ యుద్ధం వల్లే గ్యాస్ ధరలు డాలర్‌కు పైగా పెరిగాయని, ఇది ప్రజలపై భారం మోపుతోందని ఆయన తెలిపారు.

మరోవైపు, అమెరికా బలగాలకు సేవలందించే క్యాథలిక్ చాప్లిన్‌ల పర్యవేక్షకుడు, ఆర్చ్‌బిషప్ తిమోతి బ్రోగ్లియో ఈ యుద్ధానికి నైతిక సమర్థన లేదని స్పష్టం చేశారు. "ధర్మబద్ధమైన యుద్ధ సిద్ధాంతం (జస్ట్ వార్ థియరీ) ప్రకారం ఇది సరైంది కాదు. ముప్పు పూర్తిగా ఏర్పడక ముందే మనం స్పందిస్తున్నాం" అని అన్నారు. ఈ ఘర్షణలో అమాయక పౌరులు, సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధానికి మతపరమైన రంగు పులమడం సరికాదని, ఏసు ప్రభువు శాంతి సందేశాన్ని ఇచ్చారని గుర్తుచేశారు.

## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి...

భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు.స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## సన్‌రైజ్ హాస్పిటల్స్ ఎండీ కుమారుడి పెళ్లి రిసెప్షన్ కు లోకేశ్ హాజరు...

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలో జరిగిన ఓ వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. విజయవాడకు చెందిన సన్‌రైజ్ హాస్పిటల్స్ ఛైర్మన్, ఎండీ డాక్టర్ మాదాల నరేంద్ర కుమార్ తనయుడి వివాహ రిసెప్షన్‌లో ఆయన పాల్గొన్నారు.మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఈ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి లోకేశ్, నూతన వధూవరులు సాయి శిశిర్, వైష్ణవిలను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయాన్ని లోకేశ్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు.వధూవరులతో కలిసి దిగిన ఫొటోలను పంచుకుంటూ, "విజయవాడ సన్ రైజ్ హాస్పిటల్స్ ఎండీ, ఛైర్మన్ డాక్టర్ మాదాల నరేంద్ర కుమార్ గారి తనయుడి వివాహ రిసెప్షన్‌కు హాజరై నవ దంపతులు సాయి శిశిర్, వైష్ణవిలను ఆశీర్వదించాను" అని తన పోస్టులో పేర్కొన్నారు. కాగా, రిసెప్షన్ వేదిక వద్ద లోకేశ్ రాకతో కోలాహలం ఓ రేంజిలో నెలకొంది. పెళ్లికి వచ్చినవాళ్లు లోకేశ్ తో సెల్ఫీలకు పోటీ పడ్డారు. లోకేశ్ నవ్వుతూ ఓపిగ్గా సెల్ఫీలు ఇచ్చారు.

## జగన్ దీనికేమని సమాధానం చెబుతారు?

- మొదటి పేజి తరువాయి
ఖర్చుతో పోలుస్తూ ఆయన కొన్ని సంచలన లెక్కలను బయటపెట్టారు.

"ఆంధ్రుల కోసం కడుతున్న రాజధానికి చదరపు అడుగుకి రూ. 12,000 అవుతుందని జగన్ అబద్ధాలు చెబుతున్నారు. అలాంటప్పుడు తన విలాసాల కోసం కట్టిన రుషికొండ ప్యాలెస్‌కు ఇంత భారీగా ఎందుకు ఖర్చు చేశారు? దీనికి జగన్ ఏం సమాధానం చెబుతారు?" అని కన్నా లక్ష్మీనారాయణ నిలదీశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, రాజధాని విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు.అమరావతి నిర్మాణానికి చదరపు అడుగుకు అయ్యే ఖర్చు కేవలం రూ. 6,985 మాత్రమేనని కన్నా పేర్కొన్నారు. అదే సమయంలో, జగన్ తన సొంత విలాసాల కోసం కట్టించుకున్న రుషికొండ ప్యాలెస్‌కు చదరపు అడుగుకు రూ. 35,714 ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు. ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. అంతేకాదు, పోలిక కోసం ఆయన తెలంగాణ కొత్త సచివాలయానికి చదరపు అడుగుకు రూ. 6,500, ఢిల్లీలోని కొత్త పార్లమెంటు భవనానికి రూ. 17,291 ఖర్చయిందని వివరించారు.

# పాత్రికేయునికి ఘన సన్మానం

**సిరిబాలలో నెతన్య చర్చిలో ఘనంగా ఈస్టర్**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఏప్రిల్ 5:**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ సిరిబాల గ్రామంలో ఈస్టర్ పండుగను ఆదివారం నేతన్య చర్చి వద్ద భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సేవకులు వసుపరి తిమోతి ఏసుక్రీస్తు పునరుద్ధాన మహిమను విశ్వాసులకు వివరిస్తూ సందేశం అందించారు.ఈస్టర్ వేడుకల సందర్భంగా మండలానికి చెందిన పాత్రికేయుడు మాదిరి చంటిబాబును దుశాల్వ కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషికి చేస్తున్న సేవలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ అమ్మ కుమారి,ముర్ల



సత్యనారాయణ, జయలక్ష్మి, ఎంపీటీసీ జోరంగి సరస్వతి, వైస్ ప్రెసిడెంట్ చల్లంగి శ్రీధర్, కోటిబాబు, బి. సత్యనారాయణ, తుచ్చా బంగారయ్య, సిహెచ్ సుహాసిని, సిహెచ్ సుదర్శన్, బి. బంగారు రాజు, బూడిద రామారావు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | మన్యం | విజయనగరం | విశాఖపట్నం | అనకాపల్లి | అల్లూరి జిల్లా

## ఘనంగా బాబు జగజ్జీవన్ రావు 119వ జయంతి వేడుకలు



**సీతమ్మపేట, పెన్ పవర్ ఎప్రిల్ 05:**విశాఖ ఉత్తరం 25వ వార్డు హరిజనవీధిలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు 119వ జయంతి వేడుకలు గాంధీ హరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన 25వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మువ్వల పోలారావు, ఉత్తర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మువ్వల సంతోష్ కుమార్ పాల్గొని బాబు జగజ్జీవన్ రావు గారి విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చేసిన కృషిని కొనియాడారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షులు జోరిగల గణేష్, వార్డు కార్యదర్శులు పిల్లి పవన్, జామి రాజు, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కొమ్ము నాగు, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు జామి సిద్దు, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షులు బుద్ధా నూకరాజు (చంటి), ఆర్టీఐ వింగ్ అధ్యక్షులు సత్యవరప్రసాద్, పాప కుమారి, నమ్మి మహేష్, ఓదురు అఖిల్, గుమ్మడి వెంకటరమణ, పొట్ల ఈశ్వర్ దుర్గాప్రసాద్, జోరిగల అప్పారావు, గుమ్మడి కార్తీక్, నాగేంద్రతో పాటు మహిళలు, పిల్లలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జిల్లా కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకారంచిన టి. నిశాంతి .





- జిల్లా ప్రగతికి భాగస్వామినై
- అల్లూరి జిల్లాను ముందుకు నడిపిస్తా

**పాడేరు, పెన్ పవర్,ఏప్రిల్ 5:**అల్లూరి జిల్లా ( పాడేరు )లో నేడు కొత్త జిల్లా కలెక్టర్‌గా టి. నిశాంతి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం ఉదయం తొలుత ఆమె పాడేరు సమీపంలోని ప్రసిద్ధ దేవాలయంలోని మోదకొండమ్మ అమ్మవారిని ఆమె కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ ప్రధాన ద్వారం వద్ద నుండి పాడేరు మండలనీకిచెందిన ఇరిడపల్లి పంచాయతీ, ఈ కొత్తూరు గ్రామస్తులు శ్రీరామ దింసా ట్రూప్ వారు దింసా నృత్యంతో స్వాగతం పలకగా, అనంతరం శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యస్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులతో పాటు, పసుపు కుంకుమ, ప్రసాదం, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. దర్శన అనంతరం అమ్మవారి గుడి నుండి నేరుగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు, జిల్లా కలెక్టర్ వారికి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికిన జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమాని శ్రీ పూజ.

కలెక్టర్ వారికి ఏఎస్ఆర్ జిల్లా ఆర్మీడ్ ఆర్ఐ వారి పోలీస్ బృందంతో కలసి గౌరవ వందనాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కలెక్టర్ తన చాంబర్ కి చేరుకొని జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ
జిల్లాలో ఇప్పటివరకు జిల్లా కలెక్టర్‌గా సేవలందించిన ఏఎస్. దినేశ్‌కుమార్ కి ఇటీవల బదిలీ పై ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఇూ××జ) మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారని, ఆయనతో జిల్లాకు సంబంధించిన అన్ని విషయాలు చర్చించమన్నారు.


ఆమే వివిధ కీలక పదవుల్లో పనిచేసి మంచి గుర్తింపు పొంది, ఇటీవల బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ పరిపాలనలో క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో వేగవంతం చెయ్యడం , సంక్షేమ పథకాల అమలులో చురుకుదనం ప్రదర్శించడం,గ్రామీణాభివృద్ధి, ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతుల పెంపు, మహిళా సాధికారత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన అధికారినిగా పేరు తెచ్చుకున్నారు.ఆమె గతంలో రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమ శాఖల్లో కూడా పని చేసి విస్తృత అనుభవాన్ని సంపాదించారు. ప్రజలకు చేరువగా ఉండే శైలి, పారదర్శక పరిపాలన ఆమె ప్రత్యేకతలుగా గుర్తించబడుతున్నాయి.

ఈరోజు అల్లూరి జిల్లా కలెక్టర్ గా పదవ బాధ్యతలు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని, జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన,రహదారి సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, విద్యా రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు అధికారుల సమన్వయంతో పనిచేస్తామన్నారు. త్వరలో జిల్లాను పర్యటించి ప్రజలు అభిప్రాయాన్ని, సమస్యలను తెలుసుకొని వారి సమస్యలకు పరిష్కారం అందించే దిశగా చూస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త కలెక్టర్ బాధ్యతలు స్వీకరించడంతో జిల్లాలో అభివృద్ధి పనులను మరింతగా ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ను కలసి శాఖపరమైన ప్రగతిని తెలియజేసారు. ఈ క్రమంలో జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమలు, జిల్లా ప్రగతి,పురోగతిని ప్రతి ఒక్కరికి పేరుపేరునా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమోషన్ పై ఏఎస్ అర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఛార్జి తీసుకున్న వెంటనే జిల్లాలో మారుమూల ప్రాంతాలలో సెల్ టవర్స్ లేని, సిగ్నల్స్ అందుబాటులో లేని ప్రాంతాలకు వెంటనే సెల్ టవర్ సదుపాయం కల్పించాలని, సెల్ టవర్కు సంబంధించిన పనులకు ఆమోదం తెలిపి మొదటి సంతకాన్ని పెట్టారు.


## నూతన కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జీకే వీధి తాహసిల్దార్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కలెక్టరుగా టి. నిశాంతి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా గూడెం కొత్త వీధి మండల తహసిల్దార్ హెచ్. అన్నాజీ రావు నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పరిపాలనా అంశాలపై ఆమెకు వివరాలు అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధి, ప్రజాసేవల మెరుగుదల దిశగా కృషి చేయాలని కలెక్టర్ టి. నిశాంతి సంకల్పం వ్యక్తం చేసినట్లు సమాచారం.



## మల్కాపురంలో రౌడీ షీటర్లకు పోలీసుల హెచ్చరిక.మార్పు దిశగా కౌన్సెలింగ్

**ములగాడ, పెన్ పవర్, ఏప్రిల్ 05:**నగరంలోని మార్కాపురం పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న రౌడీ షీటర్లకు పోలీసులు ప్రత్యేక కౌన్సె లింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మం సీ.ఐ గొలగని అప్పారావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా సీ.ఐ. అప్పారావు మాట్లాడుతూ, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని రౌడీ షీటర్లకు స్పష్టంగా సూచించారు. సమాజంలో శాంతి, భద్రతలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తమ ప్రవర్తనలో మార్పు తీసుకురావాల్సి న అవసరం ఉందని ఆయన వివరించారు.
అలాగే, భవిష్యత్తులో ఎవరైనా నేరాలకు పాల్ప డితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం. చారు. యువత తప్పుదారులు పడకుండా ఉండేందు కు ఇలాంటి కౌన్సెలింగ్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సమాజంలో శాంతి భద్రతలు



స్థిరపడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారు లు కోరారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పత్రిక పెద్దల అండతో అక్రమ బినామీ నిర్మాణం.

- ముడుపుల మైకంలో పంచాయతీ రెవెన్యూ శాఖ అధికారులు.
- గిరిజననేతరుల బినామీ అక్రమ నిర్మాణాల్లో వేల రూపాయలకు ఒప్పందాలు కుదుల్చుకుంటున్న పంచాయితీ అధికారులు.

**అరకులోయ పెన్ పవర్ 5:**ప్రముఖ పర్యటక కేంద్రమైన అందాల అరకులోయ మండల కేంద్రంలో మితిమీరి పోతున్న అక్రమ బినామీ నిర్మాణాలు. గిరిజననేతరులకు అండగా కొంతమంది పత్రిక పెద్దలు ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ముడుపుల మైకంలో గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, డబ్బులకు ఆశపడి అండదండగా నిలుస్తున్నారని స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు. గిరిజననేతరూల అక్రమ బినామీ నిర్మాణాల్లో వేల రూపాయలకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్న స్థానిక పంచాయతీ రెవెన్యూ అధికారులు.వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండల కేంద్రం పెద్దలబుడు గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో నాగరాజు టీ స్టాల్ వీధి రహదారి , ఎయిర్టెల్ సెల్ టవర్ సమీపంలో ఓ గిరిజననేతరుడు ప్రభుత్వ అనుమతి లేని అక్రమ బినామి నిర్మాణం నిర్మిస్తున్నారని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పత్రిక పెద్దల అండ దండాలు గ్రామపంచాయతీ అధికారుల ప్రోత్సాహం, రెవెన్యూ అధికారుల బలంతో అక్రమ నిర్మాణం చేపడుతున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణం యాజమాన్య గిరిజననేతరుడకు వివరణ కోరగా పంచాయతీ అధికారులకు రెవెన్యూ అధికారులకు పత్రికా పెద్దలకు సెటిల్మెంట్ బేరా సారాలు చేసుకున్నానని నాకు ఎవరు అడ్డు చెప్పేది లేదని అహంకార ప్రవర్తనతో పాత్రికేయులకు సమాధానం ఇస్తున్నట్టు విశ్వాసనీయ సమాచారం. అక్రమ నిర్మాణ యాజమాన్యంతో బేరా సారాలు రహస్య ఒప్పందాలతో నాకు పెద్దలు అక్రమ నిర్మాణం నిర్మించి పెడుతున్నారని నిర్మాణం దారుడు చెపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ప్రభుత్వం అనుమతి లేని అక్రమ నిర్మాణానికి నోటీసులు అందించి తక్షణమే నిర్మాణం పనులు నిలుపుదల చేయాలని, లేకుంటే స్థానిక పంచాయతీ రెవిన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని, గిరిజననేతరూల అక్రమ బినామి నిర్మాణాలకు మద్దతు పలుకుతున్న పత్రిక పెద్దల సంగతేంటో తేలుస్తామని స్థానిక గిరిజనులు కొందరు గుసగుసలాడుతున్నారు. అక్రమ నిర్మాణం పై శాఖపరమైన చర్యలు చేపట్టాలని లేనియెడల జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. వివరణ.
పెద్దలబుడు గ్రామపంచాయతీ అధికారులకు వివరణ కోరగా ప్రభుత్వా



అనుమతి పత్రాలు లేకుండా నిర్మాణాలు చేపడితే శాఖపరమైన చర్యలు చేపడతామని నిర్మాణం పనులు నిలుపుదల చేస్తామని స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులకు వివరణ కోరగా మాకు ఎటువంటి అనుమతులపై దరఖాస్తులు పెట్టుకోలేదని వారు స్పష్టం చేశారు.

## అమరావతికి జేజేలు కొడుతూ గాజువాకలో పల్లా శ్రీనివాసరావు భారీ బైక్ ర్యాలీ





**గాజువాక ,: పెన్ పవర్, ఏప్రిల్ 05:** అమరావతికి లోకసభలో చట్టబద్ధత బిల్లును ఆమోదించిన సందర్భంగా గాజువాక నియోజకవర్గం లో కూటమి నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాదని ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మ గౌరవం అని , అమరావతి పోరాటంలో రైతులు చేసిన త్యాగం మరువలేనిదని కొనియాడారు. అమరావతి చట్టబద్ధత ఆమోదించడం వలన ఆంధ్ర ప్రజల ఆకాంక్షలకు న్యాయం జరిగిందని . రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు పల్లా పునరుద్ఘాటించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికి గందరగోళం వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులు సృష్టించేలా వైకాపా నాయకులు నీచ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, జనసేన నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, మాజీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, రాజానా రామారావు,నరసింహ పాత్రుడు, పల్లా శ్రీనివాసరావు, పలు వార్డుల అధ్యక్షులు సింగూరి అనంత్, నల్లూరి సూర్యనారాయణ, గోమాడ వాసు, రట్టి వాసు, కర్రీ దసేంద్ర, కోయిలాడ శంకరరావు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రసాదుల శ్రీనివాస్
గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త

## ఈస్టర్ వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 05. :**విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఈస్టర్ పర్వ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా స్థానిక క్రిస్ట్ ఫస్ట్ చర్చ్‌లో ఏర్పాటు చేసిన ప్ర త్యేక ప్రార్థన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యేసు క్రీస్తు మృత్యుంజయుడై తిరిగి సజీవుడిగా లేచిన రోజు ఈస్టర్ అని, ఇది ప్రపంచ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పర్వ దినమని తెలిపారు. ప్రేమ, క్షమ, సేవా భావాలు ప్రతి ఒక్కరిలో పెంపొందాలని ఆకాంక్షించారు. ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవ సోదర సోదరీమణు లకు ఎమ్మెల్యే ఈస్టర్ శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం చర్చ్ పాస్టర్ దంపతులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కూటమి ప్రతినిధులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 27వ వార్డులో బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహణ



**విశాఖ,పెన్ పవర్, ఏప్రిల్ 05 :**దక్షిణ నియోజకవర్గం 27వ వార్డు ఆశీలమెట్ట అశోక్ నగర్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్డు అధ్య క్షుడు సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూ లమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్తగా దేశానికి విశేష సేవలు అందిం చారని తెలిపారు. సామాజిక న్యాయం, సమాన త్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయ మని కొనియాడారు. దళితుల అభ్యున్నతి కో సం ఆయన చూపిన మార్గాన్ని యువత ఆద ర్శంగా తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను రక్షించండి మహాప్రభో



**-మా మొర ఆలకించు మని పాలకులకు వినతి**

**కూర్మన్నపాలెం: పెన్ పవర్, ఏప్రిల్ 05:**పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న గాజువాక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను రక్షించండని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు సిపిఎం స్టీల్ డివిజన్ మరియు గాజువాక డివిజన్ ఆధ్వర్యంలో కాలుష్యం కోరల నుండి గాజువాక ప్రజల ప్రాణాలు ఆరోగ్యాలను రక్షించండి అని నినాదంతో ఈరోజు నుంచి 12 వ తారీకు వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ పాదయాత్రను కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం, జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి ఎం జగ్గు నాయుడు కూర్మన్నపాలెం ఆర్చి వద్ద ప్రారంభించారు.

ఈ సందర్భంగా కె లోకనాథం మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం ప్రతి ఒక్కరి హక్కు కానీ నేడు కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టేందుకు కాలుష్యం పరిశ్రమలతో గాజువాక ప్రజల ఆరోగ్యం గా జీవించే హక్కు ను స్థానిక ప్రజాప్రతినిధులు హరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇవి వెదజల్లే విషపూరిత వాయువుల ద్వారా గాజువాక, కూర్మన్నపాలెం, గంట్యాడ, గంగవరం, వడ్లపూడి, అగనంపూడి తదితర ప్రాంతాల లో నివసించే ప్రజలు నిరంతరం ఆస్మా, బ్రాంక్రైటీస్ వంటి శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్నారని ఆయన వివరించారు. ఢిల్లీ మహానగరం కంటే నేడు గాజువాకలో వాయు, శబ్ద కాలుష్యం అధికంగా ఉన్నాయని అనేక నివేదికలు తెలియజేస్తున్న కాలుష్యం నియంత్రణ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడానికి ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వం ఈ కాలుష్యాన్ని అరికడతామని ప్రజలు నమ్మించి అధికారం చేపట్టి ప్రజా ఆరోగ్యాలను గాలికి వదిలి అదానీ పక్షం వహిస్తున్నాయని ఆయన అన్నారు. అదాని పోర్ట్ 31 బెర్త్ లతో 64 మిలియన్ టన్నుల నుంచి 250 మిలియన్ టన్నుల కు విస్తరిస్తే కాలుష్యం ఎంత ఎక్కువ ఉంటుందో ఊహించలేమని స్పష్టం చేశారు. అత్యంత చవకైన సముద్ర రవాణా తో కోట్లు కొల్లగొట్టేందుకు స్టీల్ ప్లాంట్ భూముల్లో ఐరన్ ఒర్ క్రషింగ్ ప్లాంట్ స్థాపించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇస్తోంది. ఇవే జరిగితే స్థానిక ప్రజానీకం ఇక్కడ నివాస ప్రాంతం కనుమరుగవుతుందని ఆయన అన్నారు. కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యాలను వెదజల్లే పరిశ్రమలకు ఇక్కడ అనుమతించరాదని ఆయన డిమాండ్ చేశారు.

జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి జగ్గు నాయుడు మాట్లాడుతూ ఈ కాలుష్యానికి తల్లి గర్భంలోని బిడ్డ మొదలు వృద్ధుల వరకు అన్ని వయసుల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని, క్యాన్సర్ వ్యాధి పెరిగిపోతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. పోర్టు నుంచి గాజువాక వరకు వివిధ కాలనీలలో అపార్ట్మెంట్ లలో నివసిస్తున్న ప్రజలు రణగొణ ధ్వనులతో దూసుకుపోతున్న వాహన శబ్దాలకు నిద్రలేని రాత్రులు గడపడమే కాక ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన వివరించారు. అభివృద్ధి అంటే అనారోగ్యంతో బ్రతుకు జీవుడా అంటూ బ్రతకడం కాదు, ఆరోగ్యంతో జీవించడం ముఖ్యం అని ఆయన అన్నారు. గాజువాక మౌలిక వసతులు కల్పనలో నిర్లక్ష్యానికి గురి అవుతున్నదని కనుక ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన వివరించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాలకుల నిర్లక్ష్యాన్ని నిలదీయాలి, కాలుష్యం నుంచి మన ప్రాణాలను మనమే రక్షించుకోవాలి, కాలుష్య పరిశ్రమలను తిప్పి కొట్టాలి అనే నినాదాలతో జరుగుతున్న పాదయాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శి పి శ్రీనివాసరాజు, సిపిఎం గాజువాక డివిజన్ కార్యదర్శి ఎం రాంబాబు, సిపిఎం పార్టీ నాయకులు జె అయోధ్య రామ్, యు రామస్వామి, వైటి దాస్, నమ్మి రమణ, టి వి కె రాజు, ఓ వి రావు, గౌరీ శంకర్, రాము, వి వి రమణ, యు వెంకటేశ్వర్లు, పాండే, ఎల్ బంగారు నాయుడు, వి ప్రసాద్, వీరస్వామి, కె సత్యనారాయణ, జి శ్రీనివాస్, డి.ఎస్.ఆర్.సి మూర్తి ఐద్వా నాయకులు కె వేణు, సంతోష్ తదితరులతోపాటు అధిక సంఖ్యలో మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి అండగా వాసుపల్లి గణేష్ కుమార్ ఆర్థిక సాయం, పరామర్శ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 05 :**విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో మరోసా రి మానవత్వాన్ని చాటుకుంటూ మాజీ ఎమ్మె ల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సేవాభావాన్ని ప్రదర్శించారు. నియోజకవర్గంలోని 34వ వార్డు, కొబ్బరి తోట ప్రాంతానికి చెందిన చింతల సత్య కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు న్న విషయం తెలుసుకున్న ఆయన, స్వయంగా ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సం దర్భంగా బాధితురాలికి ధైర్యం చెప్పిన వాసు పల్లి గణేష్ కుమార్, తన సొంత నిధుల నుంచి రూ.5,000 నగదు సహాయంతో పాటు ఒక బి య్యం బస్తాను అందజేశారు. ఆయనతో పాటు 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ కూడా పాల్గొన్నారు.సహాయం అందుకున్న చింతల సత్య కుటుంబ సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. దక్షిణ నియోజకవర్గంలో పేదల పక్షాన నిలిచే నాయ కుడిగా ఆయనను కొనియాడారు. నిరంతరం పేదలకు ఆర్థిక సాయం, విద్యా సహాయం అంది స్తూ సేవలు చేస్తున్న ఆయన కృషి ప్రశంసనీయ మని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, మాజీ కా ర్పొరేటర్లు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి నాయ కులు లింగం శ్రీనివాస్, లండ రమణ, వాసుపల్లి ధనరాజు, జ్యోతి, దూడ అప్పారావు, గల్లీ పా ర్వతి, అంబటి అప్పలరాజు, కారి దానియమ్మ, పోటీలా అప్పారావు, సతీరాజు, నాగమణి, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో ఆధ్యాత్మిక శిక్షణా తరగతులు ప్రారంభం





**గాజువాక: పెన్ పవర్ , ఏప్రిల్ 05:**జీవీఎంసీ పరిధి 65వ వార్డు భానోజీ తోట వాంబే కోలనీ గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆధ్యాత్మిక శిక్షణ తరగతులు ప్రారంభించారు. 6సంవత్సరాలనుండి 18సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సనాతన ధర్మం పై అవగాహనా కలిపించాలానే లక్షంతో విష్ణు సహస్ర నామం, భగవతగీత,రామాయణం, పెద్దలు, గురువులపై భక్తి బావాలతో ఎలా మెలగాలి, మంత్ర ధ్యానం, విలువలతో కూడిన విద్య వంటి అంశాలపై ఏప్రిల్ 5 నుండి 45రోజులు పాటు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నేర్పడం జరుగుతుందని తెలిపారు. ఈ తరగతులు ఉచితంగా అందించడమే కాకుండా పిల్లలకు రుచికరమైన అల్పాహారం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులకు విజయకుమార్ నాయక్ నేషనల్ వైస్ చైర్మన్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ వారిచే శిక్షణ తరగతులు నిర్వహించన కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థు లు పాల్గొన్నారు.

# టాప్-5లో విశాఖ దక్షిణం


**డిజిటలైజేషన్‌లో దక్షిణకు జోష్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 05 :**వైఎస్సార్సీపీ చేపట్టిన డిజిటలైజేషన్ కార్యక్ర మంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం విశేష ప్రగ తి సాధించింది. మాజీ ఎమ్మెల్యే నాయకత్వంలో ఈ నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా టాప్-5లో స్థానం దక్కించుకోవడం ప్రాధాన్యత సంతరించు కుంది. ఆదివారం ఆశీలమెట్టలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో పార్టీ శ్రేణు లతో వాసుపల్లి సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకుల ను అభినందిస్తూ స్వీట్లు పంచి ఉత్సాహాన్ని పెంపొందించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను శాతం వంద పూర్తి చేయడంలో కార్యకర్తల కృషి కీలకమని ఆయన పేర్కొన్నారు. ఇక ఓటీపీ వెరి ఫికేషన్ ప్రక్రియను కూడా అదే వేగంతో పూర్తి చేసి రాష్ట్రంలో తొలి స్థానాన్ని సాధించాలని వాసుపల్లి పిలుపునిచ్చారు. ఇందుకు ప్రతి కార్య కర్త సమన్వయంతో పని చేయాలని సూచిం చారు.ప్రజల్లో పార్టీపై విశ్వాసం కొనసాగుతోంద ని, గతంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమా లు ప్రజలకు మేలు చేశాయని ఆయన తెలిపా రు. మాజీ ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచిందని, అలాంటి పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై విమ ర్శలు గుప్పిస్తూ, హామీల అమలులో విఫలమైం దని ఆరోపించారు. వైఎస్సార్సీపీ అమలు చేసిన పథకాలను తమవిగా చూపించుకునే ప్రయత్నా లు సరికావని వ్యాఖ్యానించారు. రానున్న రోజు ల్లో పార్టీ మరింత బలపడుతూ తిరిగి అధికా రంలోకి వస్తుందని వాసుపల్లి విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 47 లక్షల సొంత నిధులతో శివశక్తి మందిర నిర్మాణం...



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 5** ...47 లక్షల సొంత నిధులతో చీపురుపల్లి మండల శివారులోని అలక నారాయణపురం గ్రామ సమీపంలో తన సొంత భూములో శివశక్తి మందిరం నిర్మాణం జరుపతున్నట్లు నిర్మాణకర్త కురిచేటి మురళీకృష్ణ ఆదివారం నాడు విలేకరులకు వివరించారు. రిటైర్డ్ నావి ఉద్యోగిగా, బ్యాంకు మేనేజర్ గా రెండు విధులు నిర్వహించిన తనకు హిందూ ధర్మం పట్ల ఉన్న మక్కువతో ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రత్యేకించి అలక నారాయణపురం గ్రామానికి సమీపంలో ఎటువంటి హిందూ దేవాలయం లేకపోవడం వలన స్థానికంగా నివాసం ఉంటున్న కొందరు క్రిస్టియన్ మతం వైపు మగ్గుచూపుతుండడం తనకు బాధాకరంగా ఉందని అన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుకొనుటకు తన సొంత నిధులతోనే గ్రామానికి సమీపంలో ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. తాను పుట్టింది భద్రాచలం అయినప్పటికీ ఉద్యోగరీత్యా చీపురుపల్లిలో స్థిరపడిన నేపథ్యంలో అలక నారాయణపురం గ్రామ సమీపంలో తన సొంత భూములలో ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. దీనికి సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి శివుడు, వినాయకుడు, పార్వతి అమ్మవారు, ఆంజనేయస్వామి, కుమారస్వామి, విగ్రహాలతో పాటు నవగ్రహాలు, పంచలోహ విగ్రహాలు కూడా సుమారు 6 లక్షల విలువచేసే వాటిని టిటిడి అందజేసింది అన్నారు. ఇప్పటివరకు సుమారు 32 లక్షల రూపాయలు ఆలయ నిర్మాణం కోసం ఖర్చు చేయగా ఇంకా 15 లక్షల రూపాయల వరకు ఆయన నిర్మాణం పూర్తి చేయుటకు అవసరమవుతుందని ఆయన వివరించారు. బంధువులు, స్నేహితులు కొద్ది మేరకు సహకరించినప్పటికీ పూర్తిస్థాయి నిధులను తానే భరిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రానున్న కార్తీకమాస సమయానికి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ కొరకు తన వంతు చేస్తున్న సేవగా ఆయన వివరించారు...

# చిట్టి చేతులు తో చిన్న సహాయం పుట్టినరోజు వేడుకల ఖర్చుతో

## పేద కుటుంబానికి రెండు నెలలు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన టమీకే. మోక్ష శ్రీ





**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 5:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు రేకులు కాలనీలో నివాసముంటున్న సునీల్ కుమార్ సుహాసిని దంపతుల రెండవ కుమార్తె మోక్ష శ్రీ పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు మరియు స్వీట్స్ పంపిణీ చేసిన మోక్ష శ్రీ మరియు కుటుంబ సభ్యులు


పుట్టినరోజు అంటే స్వీట్స్ పంచడం కేక్ కట్ చేయడం ఫ్రెండ్స్ తో పార్టీ చేసుకోవడం ఇలాంటివి గుర్తొస్తాయి దీనికి భిన్నంగా

సునీల్ కుమార్ ,సుహాసిని దంపతుల ఆలోచన మేరకు కూతుర్ని నచ్చి చెప్పి ,(ట్రైబల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ) ట్రెజరర్ .కోటేశ్వరరావు ద్వారా విషయం తెలుసుకొని

పెదబయలు మండలం అల్లం పుట్టు గ్రామానికి చెందిన భీమేశ్వరి భర్త మరణించి ఇద్దరు పిల్లల తో పాడేరు లోచలీ పుట్టు లో నివాసం ఉంటున్నరుని కుటుంబ పోషణ కూడా ఇబ్బందిగా ఉందని తెలుసుకొని ఆ కుటుంబానికి రెండు నెలల సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది కుటుంబ సభ్యులు తెలిపారు .

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ రిపోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పి .సూర్యరావు

ట్రైబల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ,ఈశ్వరమ్మ ,కవిత , కుటుంబ సభ్యులు పూర్వాంగ్ సర్వజిత్ ,లాస్య శ్రీ పాల్గొన్నారు.




## సెలవుల్లో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

- గూడెం కొత్తవీధి ఎస్సై సురేష్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 5:** పాఠశాలలు, హాస్టళ్ల నుంచి సెలవులకు ఇంటికి వచ్చే పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని జీకేవీధి ఎస్సై సురేష్ సూచించారు. సెలవుల సమయంలో పిల్లలు ఖాళీగా ఉండటంతో మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాల వినియోగం వైపు మళ్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేసిన ఆయన, తల్లిదండ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. అలాగే పిల్లల ఆన్‌లైన్ అలవాట్లపై నిరంతరం పర్యవేక్షణ అవసరమని, పిల్లలకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని పేర్కొన్నారు.పిల్లల భవిష్యత్తు, భద్రత దృష్ట్యా తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి ప్రవర్తనను గమనించాలని ఎస్సై సురేష్ సూచించారు.

## ఘనంగా ఎల్లపువానిపాలెంలో తుడుపులమ్మ, సత్తెమ్మతల్లి పండుగ



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** జీవీఎంసీ 89వ వార్డు, ఎల్లపువానిపాలెంలో శ్రీ తుడుపులమ్మ, సత్తెమ్మతల్లి పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించబడాయి. అమ్మవారిని దర్శించిన జనసేన నాయకులు బెహరా భాస్కరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురళీకృష్ణ, కంపర కోటేశ్వరరావు, గొడ్డు నాగరాజు, కప్పరాడ సంతోష్, ఇల్లపు సురేష్ తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్తులతో సందడి చేసిన పండుగ

పండుగ సందర్భంగా భక్తులతో ప్రాంతం కిక్కిరిసిపోవడంతో వేడుకలు ఘనంగా జరిగాయి.

## ఘనంగా విశాఖ పశ్చిమలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 90, 91వ వార్డుల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయ పోరాట యోధుడిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గం నేటికీ అందరికీ ఆదర్శమని చెప్పారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఆచరించిన సిద్ధాంతాలు ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందని గణబాబు పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను గౌరవిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## ఘనంగా విశాఖ సాహితి 56వ వార్షికోత్సవం





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ : 5** విశాఖలోని గాయత్రి విద్యా పరిషత్‌లో విశాఖ సాహితి 56వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాహితీ, సామాజిక రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నందవరపు సోములుని విశాఖ సాహితి వారు ఘనంగా సత్కరించారు. ఇటీవల ఆయనకు ఉగాది పురస్కారం రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేయడం విశేషం. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కోలవెన్ను మలయవాసిని మాట్లాడుతూ గత 56 సంవత్సరాలుగా విశాఖపట్నంలో సాహితీ అభివృద్ధికి సంస్థ చేసిన కృషిని గుర్తు చేశారు. అనేక మంది సహకారంతో ఈ స్థాయికి చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన చెరువు రామకోటయ్య మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా నందవరపు సోములు చేసిన సామాజిక సేవలు ప్రశంసనీయమని అన్నారు. నిత్యానందరావు, వై.వి.అనురాధ, డి.విజయలక్ష్మి, శంకర్ నీళ్లు భాగవతుల పాల్గొని ప్రసంగించారు. సుమారు 40 ఏళ్లుగా సామాజిక సేవలందిస్తూ 37కి పైగా పురస్కారాలు అందుకున్న నందవరపు సోములు సేవలను ఈ సందర్భంగా విశేషంగా కొనియాడారు. ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకోవడం ఆయన కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందు సుబ్బారావు, గొరపల్లి బంగార్రాజు, అండి బోయిన శ్రీనివాస్, ఎం.ఎన్.వి. శ్రీనివాస్, వల్లూరి జగదీష్ చంద్రశేఖర్, నన్నపనేని మల్లికా చౌదరి తదితరులు పాల్గొని నందవరపు సోములు ను అభినందించారు. అనంతరం నందవరపు సోములుతో పాటు ఇతర పురస్కార గ్రహీతలను సత్కరించి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

## 48వ వార్డులో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజనపై ఇంటింటికి అవగాహన



- కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ఉపయోగించుకోవాలని ప్రజలకు గంకల సూచన
- పర్యావరణ హితమైన విద్యుత్‌ను ప్రోత్సహిద్దాం :గంకల కవిత అప్పారావు యాదవ్

**విశాఖ ఏప్రిల్ 5:(పెన్ పవర్)**జీవీఎంసీ 48వ వార్డు ఇందిరా నగర్ – 1లో 48వ వార్డు మాజీ కార్పొరేటర్, మాజీ జీవీఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్,మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజనపై అవగాహన కల్పించారు.మురళి నగర్ ఎలక్ట్రికల్ ఏఈ సుగుణ,సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.ఇంటి పైకప్పు పైనే సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకొని ఇంటికి సరిపడా విద్యుత్‌ను వాడుకోవచ్చుని,ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని వివరించారు. అవసరానికి ఎక్కువైన విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించి, ఆదాయం కూడా పొందవచ్చుని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ వార్డులో చాలా వరకు విద్యుత్ సంబంధిత సమస్యలను గడిచిన ఐదేళ్లలో పరిష్కరించడం జరిగిందన్నారు.సాంప్రదాయ విద్యుత్ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడం, పర్యావరణ హితమైన విద్యుత్‌ను ప్రోత్సహించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.సోలార్ ప్యానెల్స్ పెట్టుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కూడా అందిస్తుందన్నారు.సౌర విద్యుత్తు వల్ల ప్రకృతికి నష్టం వాటిల్లదని, విద్యుత్తు బిల్లులు కూడా గణనీయంగా తగ్గుతాయని చెప్పారు. ప్రతి ఇంటి రూఫ్ టాప్ మీద ప్రభుత్వ రాయితీ లభిస్తుందని, మిగతా సొమ్ము బ్యాంకులు తక్కువ వడ్డీ రేటుకు రుణాలుగా సమకూరుస్తాయని వివరించారు.విద్యుత్తు వినియోగం అనేక రెట్లు పెరిగిందని, దానికి తగ్గట్టు ఉత్పత్తి కూడా పెరగాలనే ఆలోచనతో పిఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని రూపకల్పన చేశారన్నారు.పర్యావరణానికి హాని చేయని సౌర శక్తి వాడకాన్ని ప్రజలంతా అలవాటుగా చేసుకోవాలని వివరించారు.

## విజయరామరాజును పరామర్శించిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్ 05 పెన్ పవర్.**మాజీ మంత్రివర్యులు శత్రుచర్ల విజయరామరాజు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి స్పందించారు.ఆదివారం నాడు ఆమె విశాఖపట్నం వెళ్లి విజయరామరాజు గారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షిస్తూ,అవసరమైన వైద్య సహాయం అందించాలని సంబంధిత వారికి సూచించారు.విజయరామరాజు త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట రాష్ట్ర కొప్పుల వెలమ డైరెక్టర్ అక్కేన మధుసూదన్ రావు,రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు,ఏఎంసి డైరెక్టర్ రామకృష్ణ,తదితరులు ఉన్నారు.

## మండలంలో ఘనంగా ఈస్టర్ (క్రీస్తు పునరుత్తాన) వేడుకలు.





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 5.** మండల కేంద్రంలోని వివిధ సంఘాలలో (చర్చి) ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేతన్య ఇమ్మానుయేల్, యెహోవా షమ్మ, ఆదివాసీ ప్రభావిత పదం, క్రీస్తు సంఘం లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు సంఘం పాస్టర్ రాజు మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు సిలువలో మరణించి సమాధి చేయబడి తిరిగి మూడవ దినమున లేచుటను ఈస్టర్ పండుగగా క్రైస్తవులు ఆచరిస్తారన్నారు. పునరుత్తాన శక్తి ద్వారా మరణం పై విజయం పొంది మరణపు ముల్లును తీసివేసి అనగా సర్వమానవాళికి రెండవ మరణం నుంచి నిత్య నరకాగ్ని నిత్య దండన అగ్నిగంధకం అగ్నిగుండకం కటిక చీకటి బిలం వేదనలేని అగ్ని ఆరని పురుగు చావని స్థలం నుంచి తప్పించడానికి యేసు పునరుద్దానం పొందాడని బోధించారు. క్రీస్తు బోధలు క్రీస్తు ఆశ్రయించి నా వారికి రెండవ మరణం లేకుండా యుగయుగాలు దేవునితో జీవించే భాగ్యం ఉందని ఇదే ఈస్టర్ (క్రీస్తు పునరుద్దాన) సందేశమని వివరించారు. ఈ కార్యక్రమాలలో సంఘ పెద్దలు, విశ్వాసులు, యువకులు, పిల్లలు పాల్గొన్నారు. అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేసుకొని ఒకరికొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వైభవంగా నాయుడుతోటలో నర్సింగ బిల్లమ్మ తల్లి అమ్మవారి పండుగ

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** జీవీఎంసీ 93వ వార్డు, నాయుడుతోటలో శ్రీ



నర్సింగ బిల్లమ్మ తల్లి అమ్మవారి పండుగ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెహరా భాస్కర రావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెహరా విజయ చైతన్య, గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురళీకృష్ణ, కర్రి సత్తిబాబు, సోమేశ్, రాజు, ఆకుల నర్సింగరావు, గొడ్డు నాగరాజు, ఇల్లపు సురేష్ తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్తులతో కిక్కిరిసిన పండుగ వాతావరణం అమ్మవారి పండుగ సందర్భంగా ప్రాంతంలో భక్తులతో కిక్కిరిసిన వాతావరణం నెలకొని, కార్యక్రమం ఘనంగా జరిగింది.

## ఘనంగా యోగ స్టూడియోను ప్రారంభించిన బెహరా భాస్కరరావు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** జీవీఎంసీ 92వ వార్డు ఇందిరానగర్‌లో



నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య యోగ స్టూడియో ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా శరీరం, మనసు, ఆత్మలను ఏకం చేసే జీవన విధానమని పేర్కొన్నారు. నిత్య యోగా అభ్యాసం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని, ఆధునిక వేగవంతమైన జీవితంలో ఒత్తిడిని తగ్గించేందుకు యోగా ఉత్తమ మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు ఇందాన సూర్యనారాయణ, గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురళీకృష్ణ, తెంటు రాము, కంపర కోటేశ్వరరావు, గొడ్డు నాగరాజు, ఇల్లపు సురేష్, బండారు శ్రీనివాసరావు, శివాజీ, త్రినాథ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాపురంలో భోజనాల పండుగ

ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెహరా భాస్కరరావు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** కృష్ణాపురంలో భోజనాల పండుగకు జనసేన నేత బెహరా భాస్కరరావు పాల్గొన్నారు. సింహాచలం ఆరిలోవ రహదారిలోని కృష్ణాపురం కొత్త గోశాలలో సేవ్ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఐదవ రోజు వేడుకలు భోజనాల పండుగలో భాగంగా ఐదవ రోజు సభలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కర రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శుద్ధమైన, సహజ ఆహారం ఆరోగ్యానికి మంచిదని సూచించారు. పర్యావరణ హిత జీవన విధానం అవలంబించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి ఆధారంగా పండించిన పంటలే ఆరోగ్యకరమని తెలిపారు. రసాయనాల వినియోగంతో భూమిని నాశనం చేయవద్దని హెచ్చరించారు. గాలి, నీరు, ఆహారం శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు, నరేష్, గేదెల మురళీకృష్ణ, కంపర కోటేశ్వరరావు, గొడ్డు నాగరాజు, ఇల్లపు సురేష్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లపువానిపాలెంలో ఘనంగా సత్తెమ్మ తల్లి పండుగ





అమ్మవారిని దర్శించుకున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** జీవీఎంసీ 89వ వార్డు, ఎల్లపువానిపాలెంలో వెలసిన సత్తెమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే గణబాబు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయంలో కొనసాగుతున్న పండుగ ఏర్పాట్లను సమీక్షించి, నిర్వహణలో పాల్గొన్న వాలంటీర్లు, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరితమైన వాతావరణం నెలకొంది. పండుగ ఏర్పాట్లలో వేపరెడ్డి వర్గానికి చెందిన నాయకులు చురుకుగా పాల్గొని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేశారు. ఆలయ పరిసరాల్లో శుభ్రత, భద్రత, ప్రసాదాల పంపిణీ వంటి అంశాలను సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామస్తులు వారి సేవలను ప్రశంసించారు.

# మొండిఖండిలో జయహో అమరావతి



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఏప్రెల్ 05) :**పార్లమెంట్ లో అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ప్రకటిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. ఈ నేపథ్యంలో నర్సీపట్నం మండలం మొండికండిలో టిడిపి అధికార ప్రతినిధి లాలం శ్రీరంగస్వామి ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు.. గ్రామస్తులు, మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం మహిళలు బిందెలతో పసుపు నీళ్లు మోసుకుంటూ ఊరేగింపుగా గ్రామ వీధుల గుండా వెళ్లి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి పసుపు, కుంకుమలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. గ్రామం అంతా పండుగ వాతావరణాన్ని తలపించేలా సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు, యువత కూడా ఉత్సాహంగా పాల్గొని జై అమరావతి అంటూ నినాదాలతో సందడి చేశారు. పూజల అనంతరం గ్రామస్తులు కొబ్బరికాయలు కొట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకుంటు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అనకాపల్లి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి లాలం శ్రీరంగస్వామి మాట్లాడుతూ, అమరావతికి రాజధాని హోదా రావడం రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్షని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అమరావతిని రాజధానిగా ప్రకటించి అభివృద్ధి పనులు ప్రారంభించారని గుర్తుచేశారు. అనంతరం వైసీపీ ప్రభుత్వం మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టిందని విమర్శించారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించడం ద్వారా అమరావతికి మళ్లీ స్పష్టత వచ్చినందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో అమరావతి దేశంలోనే అగ్రగామి రాజధానిగా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి స్థిరమైన రాజధాని రావడం అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్ష స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు, అడ్వకేట్ లాలం సాయి ప్రశాంతి, రెడ్డి దేవి, పైల లీలావతి, లాలం పాప, లాలం అప్పలనాయుడు, చుక్క రమణ, కన్నూరి అప్పన్నబాబు, చిటికెల రమణ, కోరుప్రోలు తాతజి, రొంగలి కన్నాల నాయుడు, చిటికెల రాము నాయుడు, లాలం నాయుడు, మండల రమణ, గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధతపై వైకాపా తప్పుడు ప్రచారాలు మానుకోవాలి : ప్రసాదుల





**గాజువాక:పెన్ పవర్, ఏప్రిల్ 05:**లోక్ సభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం లభించిన సందర్భంగా గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లీగల్ సెల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కొవ్వొత్తులు వెలిగించారు . నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు మండా నరేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ హాజరయ్యారు. లోకసభలో అమరావతి బిల్లుకి ఆమోదం ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు న్యాయం జరిగిందని , వైకాపా నాయకులు రాజధాని,రైతుల పట్ల చేసిన వ్యాఖ్యలకు సిగ్గు తెచ్చుకోవాలని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం మూడు రాజధానులు అని రాష్ట్ర ప్రజలకు గందరగోళాన్ని సృష్టించారన్నారు. ఇకనైనా వైకాపా నీచ రాజకీయాలు మానుకోవాలని ప్రసాదుల హితవు పలికారు . కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షుడు మండ నరేంద్ర,లీగల్ సెల్ ప్రతినిధులు పోతిన రాంబాబు, ప్రవీణ్ కుమార్, పల్లా శ్రీనివాసరావు, పీవీ సత్యనారాయణ, ప్రవీణ్, నర్సింగ్ యాదవ్, రాజకుమార్, పాల్గొన్నారు.

# మన్యంలో ఇటుకల పండుగ సందడి





- గిరిజన సాంప్రదాయం ప్రకారం మహిళలు పజార్లు వసూలు.
- పండగ నేపథ్యంలో సామూహిక సహపంక్తి భోజనాలు ఏర్పాట్లు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 05.** అల్లూరి జిల్లా ఏజెన్సీ వ్యాప్తంగా ఇటుకల పండుగ సందడి ప్రారంభమైంది. నెలరోజులపాటు గిరిజనులు జరుపుకునే ఈ పండుగ ముంచంగిపుట్టు మండల వ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. మహిళలు రహదారుల మీద తాళ్లతో, వెదురు కర్రలతో గేట్లు ఏర్పాటు చేసి వాహనదారుల నుంచి పజోర్ చందా వసూలు చేస్తున్నారు. శనివారం, ఆదివారం వారపు సంతలు కావడంతో పెదబయల నుంచి జోలపుట్టు, డుడుమ వరకు రహదారి వెంట మహిళలు గిరిజన సాంప్రదాయబద్ధంగా పజోర్ వసూలు చేస్తున్నారు. చందా వసూలు చేసిన డబ్బులతో మహిళలు సరదాగా ఏదో వస్తువులు కొనుగోలు చేసి ఉమ్మడిగా భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుంటారు. ఇటుకల పండుగ సందర్భంగా పురుషులు గిరిజన సాంప్రదాయం ప్రకారం వేటకు వెళ్తారు. ఆంధ్ర ఒడిస్సా జోలపుట్టు ప్రాంతంలో నైతే ఈత దుంపలు, బోడెంగులు వంటి వంటకాలను చేసుకొని ఎంతో ఇష్టంగా తింటారు. ఇటుకల పండుగలో ముఖ్యంగా యువతులు చెట్ల కొమ్మలపై ఉయ్యాలను ఏర్పాటుచేసి ఉయ్యాలా ఊగుతూ పాడే పాటలు ఎంతో విన్నయింపుగా ఉంటుంది. ఇటుకల పండగ నేపథ్యంలో గ్రామ పొలిమేరలోని సంకుదేవుని పూజిస్తారు. ఈ పండుగ గిరిజన తెగల మధ్య ఐక్యతను, సంస్కృతిని చాటి చెబుతుంది. ఆదివారం ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతం వనుగుమ్మ, జోలపుట్టు, మాకవరం, కడుతులతోపాటు తదితర గ్రామాల్లో ఎంతో ఘనంగా నిర్వహించారు. నెల రోజులపాటు ఎంతో సంతోషంగా ఉత్సాహంగా జరుపుకొనే ఈ పండుగతో గిరిజన ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది.

## రింతాడ కేంద్రంలో వాహనాల విస్తృత తనిఖీలు 22 మందికి జరిమానాలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 5:**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ కేంద్రంలో నేషనల్ హైవే వద్ద వాహనాల విస్తృత తనిఖీలు నిర్వహించడమే భాగంగా 22 మందికి జరిమానాలు విధించబడినట్లు జీకేవీధి ఎస్సై సురేష్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీలను ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. తనిఖీల సమయంలో ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. హెల్మెట్లు తప్పక ధరించాలంటూ, వాహనాలకు సరైన పత్రాలు ఉండాలంటూ హెచ్చరించారు. పత్రాలు లేకపోతే, రూల్స్ ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవని స్పష్టంగా సూచించారు. వీటిలో నలుగురు హెల్మెట్ లేకుండా వాహనం నడిపినట్లు పట్టుబడ్డారు. అలాగే రికార్డులు సక్రమంగా లేని 18 మంది వాహనదారులకు చట్ట ప్రకారం జరిమానా విధించారు. ఎస్సై సురేష్, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అతను రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ తనిఖీలను ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే రూ. 10,000 జరిమానా విధిస్తామని, అలాగే అన్ని రోడ్డు నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని కఠినంగా సూచించారు.

# ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన

మాజీ మంత్రి మేరుగు నాగార్జున

దళితులపై అన్యాయాలపై ఆగ్రహం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 05 :**మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డులోని పార్టీ కా ర్యాలయంలో మాజీ మంత్రి మేరుగు నాగార్జున పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాష్ట్రంలోని ప్రస్తుత పాలనపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.మేరుగు నాగార్జు న మాట్లాడుతూ, ఎన్ . చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వంలో రాజ్యాంగ విలు వలు దెబ్బతింటున్నాయని విమర్శించారు. రా జ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు చట్టా లను విస్మరిస్తూ వ్యవహరిస్తున్నారని ఆరోపిం చారు.స్పీకర్, డిప్యూటీ స్పీకర్ వంటి ఉన్నత పదవుల్లో ఉన్నవారు దళితులపై దాడులకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మా జీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఒక దళితు డిపై దాడి చేసిన ఘటనలో ఇప్పటివరకు కేసు నమో దు చేయకపోవడం అన్యాయమని అన్నారు. అలాగే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు తప్పుడు కేసులు నమోదు చేసి దళితులను వేధిస్తున్నారని ఆరోపించారు.ఇక ఎలమంచిలి జనసేన ఎమ్మెల్యే విజయ్ కుమార్ దళితులకు చెందిన సుమారు రూ.200 కోట్ల విలువైన భూ ములను ఆక్రమించుకున్నారని కూడా ఆరోపిం చారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యా ణ్ నియోజకవర్గంలో దళితులను వెలివేస్తున్నా రని విమర్శించారు.రాజమండ్రిలో దళితులను పోలీస్ స్టేషన్‌లో అవమానకరంగా ప్రవర్తించిన ఘటనలు చోటు చేసుకున్నాయని, కూటమి నా యకుల వేధింపులను తట్టుకోలేక కొంత మం ది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల పట్ల ప్రభుత్వం వైఖరి తీవ్రంగా వ్యతిరేకంగా ఉందని, వెంటనే బాధ్యు లపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు, నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారా వు, కార్యాలయ పర్యవేక్షకులు రవి రెడ్డి, పరిశీల కురాలు పెడాడ రమణి కుమారి, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీతో పాటు పార్టీ నాయకులు పివి సురేష్, వావిలపల్లి ప్రసాద్, రేయ్యి వెంకట రమణ, కెవిఎన్ శశికళ, బోని శివరామకృష్ణ, రామన్న పాత్రుడు, తుళ్ళి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం





- అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా
- ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతోనే భవిష్యత్తు
- గంటా శ్రీనివాసరావు, భీమునిపట్నం, శాసనసభ్యులు

**విశాఖ ఏప్రిల్ 5:(పెన్ పవర్)**శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం అని భీమునిపట్నం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఉదయం సింహాచలం దేవస్థానానికి చెందిన గోశాల వద్ద సేవ్ సంస్థ విజయరామ్, సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ ల నేతృత్వంలో అయిదవ రోజు శబల భోజనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం శబల భోజనాల నిర్వహణ కోసం విజయరామ్ అడిగిన అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా అని హామీ ఇచ్చారు. ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతోనే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది అన్నారు.

పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండించి పండించిన పంటలే తాను ఆహారం గా భుజించడం జరుగుతుంది అన్నారు. తాను పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభం చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు ప్లాస్టిక్, ఫ్లెక్సీలు లేకుండా నిర్వహించిన ఈ శబల భోజనాల పండుగ కన్నుల పండువగా ఉంది అన్నారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా జీవించే మనమంతా ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం కృషి అన్నారు. శబల భోజనాలకు జాతీయ స్థాయిలో ప్రచారం, కృషి అవసరం అని, తనవంతు సహకారం అందిస్తామని చెప్పారు.

సిపిఐ జాతీయ నాయకులు జెవి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మన తినే ఆహారం ఆరోగ్యకరమైనది కావాలని కోరారు. ఇందుకు కృషి చేస్తున్న వారందరికీ ఆయన అభినందించారు.

విజయరాం మాట్లాడుతూ ప్రతి నెలా 25 మంది గర్భవతులకు కులాకార్ బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఆ బియ్యం సంకల్ప కళా గ్రామం ద్వారా అందజేస్తాం అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు, విశాఖపట్నం జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్ర ధామా, కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్ర రావు, జి విఎంసి అడిషనల్ కమిషనర్ నల్లనయ్య, వృక్ష మిత్ర అవార్డు గ్రహీత మందపాటి రామరాజు, దేవస్థానం ఇఓ జె. వెంకటరావు, తిరుపతి నుంచి వచ్చిన వంశీప్రియ, డాక్టర్ సుశీల మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు ఎం ఆర్ ఎన్ వర్మ, మేంగోమేన్ అప్పాజీ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కోకో అండ్ కేన్ రాజశేఖర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు

# కాసుల కక్కుర్తి.. పేదవాడి ప్రాణానికి గండం!




- వైద్యో నారాయణో హరిః.. నాటి మాట!
- వ్యాపారమే పరమావధి.. నేటి బాట!
- వైద్య పట్టాతో శస్త్రచికిత్సలా? చట్టం ఏం చెబుతోంది?

**విశాఖ, పెన్ పవర్, ఏప్రిల్ 05 :**వైద్యం అంటే ప్రాణం పోసేది.. కానీ నేడు కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల తీరు చూస్తుంటే అది వ్యాపారంగా మారిందనిపిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మరియు చిన్న పట్టణాల్లో కేవలం ప్రాథమిక వైద్య పట్టా ఎం. బి బి ఎస్ ఉన్న వైద్యులు కూడా శస్త్రచికిత్స నిపుణు లు'గా అవతారమెత్తి పేద రోగులకు ఆపరేషన్లు చేసేస్తున్నారు. ఇది కేవలం అనైతికమే కాదు, అక్షరాలా చట్టవిరుద్ధం.

అర్హత ఎంత? ఆపరేషన్లు ఎందరికి?

జాతీయ వైద్య కమిషన్ నిబంధనల ప్రకారం, ప్రాథమిక వైద్య పట్టా అనేది కేవలం సాధారణ చికిత్సలకు మాత్రమే పరిమితం. వీరు కేవలం. సాధారణ వైద్యులుగా రోగాలను గుర్తించి మందులు ఇవ్వడానికి, చిన్నపాటి గాయాలకు కుట్లు వేయడానికి మాత్రమే అర్హులు.

నిజమైన శస్త్రచికిత్స నిపుణుడు ఎవరు?

ఒక వైద్యుడు ఆపరేషన్ చేయాలంటే ప్రాథమిక పట్టా తర్వాత శస్త్రచికిత్సలో స్నాతకోత్తర పట్టా ఎం. ఎస్- మాస్టర్ ఆఫ్ సర్జరీ లేదా దానికి సమా నమైన జాతీయ బోర్డు డిగ్రీని పూర్తి చేయాలి. గుండె, మెదడు వంటి క్లిష్టమైన అవయవాలకు ఆపరేషన్ చేయాలంటే అత్యున్నత స్థాయి ప్రత్యేక నిపుణత ఎం సి హెచ్ కలిగి ఉండాలి.

మాయమాటలతో దోపిడీ"తక్కువ ధరకే ఆపరేషన్" అనే మాయమాటల తో ప్రైవేట్ ఆసుపత్రులు పేద రోగులను ఆకర్షిస్తున్నాయి. ప్రత్యేక నిపుణులకు ఇచ్చే రుసుము ను మిగిల్చుకోవడానికి ఆసుపత్రి యాజమాన్యాలు అక్కడే పని చేసే సాధారణ వైద్యులతో శస్త్ర చికిత్సలు చేయిస్తున్నాయి.

నిపుణుల హెచ్చరిక: తగిన అర్హత లేని వైద్యు డు శస్త్రచికిత్స చేస్తే,మత్తు మందు లోపాలు లేదా కోతల్లో జరిగే పొరపాట్ల వల్ల రోగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం 90 శాతం ఎక్కువగా ఉంటుంది.

రోగులు గమనించాల్సిన అంశాలు:

నామఫలకాన్ని గమనించండి: డాక్టర్ పేరు పక్కన కేవలం ఎం.బి.బి.ఎస్ అని ఉంటే వారు పెద్ద తరహా ఆపరేషన్లు చేయడానికి అనర్హులు.

పట్టాను సరిచూసుకోండి: శస్త్రచికిత్స నిపుణు డు ఎం.ఎస్, ప్రసూతి మరియు స్త్రీ రోగ నిపుణు లు ఎం.ఎస్ - గైనకాలజీ వంటి అర్హతలు ఉన్నా యో లేదో అడగండి.

నమోదు సంఖ్య: వైద్య మండలి గుర్తింపు పొంది న నిపుణుడు అవునా కాదా అనేది అంతర్జాలం లో వారి నమోదు సంఖ్య హక్కు.ద్వారా తనిఖీ చేయవచ్చు.


ప్రభుత్వ నిఘా ఏది?

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రైవేట్ ఆసుపత్రుల పై నిరంతరం నిఘా ఉంచాలి. అర్హత లేని డాక్టర్లతో ఆపరేషన్లు చేయిస్తున్న ఆసుపత్రుల అనుమతులను రద్దు చేయాలి. పేదవాడి రక్తాన్ని వ్యాపారంగా మార్చుకుంటున్న "నకిలీ" వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

పేదరికం శాపం కాకూడదు. తక్కువ ధరకు వైద్యం దొరుకుతుందని ప్రాణాలను పణం గా పెట్టకండి. శస్త్రచికిత్సకు ముందు వైద్యుడి అర్హతను అడగడం మీ హక్కు.

# క్రికెట్ గొడవ హత్యకు దారి తీసిన వైనం



## వివాదాలకు కేరాఫ్ క్రికెట్ మైదానం

**విశాఖ తూర్పు,పెన్ పవర్,ఏప్రిల్5:** ఆరిలోవ,పెద్దగదిలిలో ఆదివారం సాయంత్రం క్రికెట్ గొడవ ఒక యువకుడి ప్రాణం తీసింది.పోలీసుల కథనం ప్రకారం..క్రికెట్ ఆడుతున్న సమయంలో అజిత్(23), కిషోర్(26) మధ్య వివాదం తలెత్తింది.మ్యాచ్ ముగిసిన తర్వాత కిషోర్ ఆగ్రహంతో పెద్దగదిలి జంక్షన్ వద్ద అందరూ చూస్తుండగానే అజిత్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్ర గాయాలైన అజిత్ అక్కడికక్కడే మృతి చెందాడు.సిఐ మల్లేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## బీజేపీ ప్రశిక్షణ మహా అభియాన్ విజయవంతం

విశాఖలో నేతల సందేశాలు




**ములగాడ, పెన్ పవర్, ఏప్రిల్ 05 :**భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యా ప్తంగా నిర్వహిస్తున్న "పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్" కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లా ములగడ మండలంలో విస్తృత స్థాయిలో శిక్షణ కార్యక్ర మం నిర్వహించారు.మండల అధ్యక్షుడు లక్క రాజు రామకృష్ణ ఆధ్వర్యంలో, రాష్ట్ర కనీస వేత నాల డైరెక్టర్ పొలిమేర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్య క్షుడు కొక్కిలిగడ్డ విజయబాబు పర్యవేక్షణలో 59వ వార్డు యాదవ్ కమ్యూనిటీ భవనంలో ఈ కార్యక్రమం ఉదయం 8 గంటల నుంచి సాయం త్రం 5 గంటల వరకు జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న , సోమువీరాజు బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం. నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, ఐటీ సెల్ కన్వీనర్ కేశవ్ కాంత్, జిల్లా కన్వీనర్ విజయానంద్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వల్లూరు మోహన్ రావు, విజయనగరం జిల్లా ఇన్‌చార్జ్ ప్రకాష్ రెడ్డి, విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎం. పరుశురాం రాజు తదితరులు హాజరై ప్రసంగించారు.నేతలు పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, బూత్ స్థాయి బలపరిచే వ్యూహాలు, సేవా కార్యక్రమాల విస్తరణపై శిక్షణ ఇచ్చారు. పార్టీని మరింత బలోపేతం చేసేందు కు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చా రు.

ఈ శిక్షణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు లో "భారత్ మాతా కి జై" నినాదాలతో సభ ఉత్సాహభరితంగా ముగిసింది.ం

## మానవాళి రక్షణార్థమై"యేసు క్రీస్తు"మరణించి తిరిగి లేచేను

- దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును
- సిస్టర్ శైలపాల్
- పి జె స్టీఫెన్ పాల్ మినిస్ట్రీస్





**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఏప్రిల్ 5:**ఈస్టర్ సండే భక్తిశ్రద్ధలతో ప్రార్థనలలో పాల్గొన్న క్రైస్తవులు.ఏసుక్రీస్తు సిలువపై మరణించి మూడవ దినమున పునరుద్ధానుడై తిరిగి లేచి ఉన్నారని. మానవాళి సమస్త పాపము నుండి విడిపింవారని ఆ దినము యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ సిరిపురం గురజాడ కళాక్షేత్రం లో పీజీ స్టీఫెన్ పాల్ మినిస్ట్రీస్ ఫౌండేషన్ ఫౌండర్ డైరెక్టర్ వారి ఆధ్వర్యంలో క్రీస్తు పునరుద్ధాన ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వాక్య సందేశమిచ్చారు.

ఏసుక్రీస్తు శిలువలో మరణించిన రోజును గుడ్ ఫ్రైడే ఆరాధనలో నిర్వహించార,ఆదివారం ఏసుక్రీస్తు పునరుద్ధానుడై తిరిగి లేచియున్నారని సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పునరుద్ధానం ఆరాధన కార్యక్రమంలో భక్తులందరూ భక్తి శ్రద్ధలతో ప్రభువును ఆరాధించారు. కార్యక్రమం అంతా ఎంత ఉత్సాహంగా ఆనంద సంతో షాలతో భక్తులు పాల్గొన్నారు. .

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

## పాల్గొన్న రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు





**గండేపల్లి, పెన్ పవర్,ఏప్రిల్ 5:** గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు ముఖ్యఅతిథిగా మహానేత బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో మోహనరావు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప నాయకుడిగా గుర్తుండిపోతారని తెలిపారు. ముఖ్యంగా దళితుల హక్కుల పరిరక్షణకు, సమానత్వం సాధనకు ఆయన చేసిన సేవలు అపారమని అన్నారు. అలాగే కేంద్ర మంత్రిగా ఆయన దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని, వ్యవసాయ రంగంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు రైతులకు ఎంతో మేలు చేశాయని వివరించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఇలాంటి మహానేతల జయంతులు జరుపుకోవడం ద్వారా యువతకు చరిత్ర, విలువలు తెలియజేయడం ముఖ్యమని, వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని పోతుల మోహనరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కిన నాగేశ్వరరావు, బోళ్ల సతీష్, కే రమేష్, జి వెంకన్న, బి రవి, దుర్గారావు, వాసు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** పేదరికంలో పుట్టి, స్వాతంత్ర సమరంలో పాల్గొని, రాజ్యాంగ రచనా సభ్యునిగా, దేశ ఉపప్రధానిగా మన దేశానికి సేవలందించిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని, ఆయన బాటలో పయనించడం మనందరి కర్తవ్యమని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక జరిగిన వేడుకల్లో నవీన్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ ఆ జీవన పర్యంతం పాటు పడ్డారని కొనియాడారు. కార్మికుల సంక్షేమం కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి పని చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, దండోరా జెండా ఆవిష్కరించింది వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, కార్యకర్తలు, దళిత నేతలు, మహిళలు పాల్గొన్నారు.

## ఇర్రిపాకలో జై అమరావతి సంబరాలు నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 5:** ఆంధ్రప్రదేశ్ ప్రజా రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందడాన్ని పురస్కరించుకుని ఆదివారం జగ్గంపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జై అమరావతి అంటూ ముగ్గులు వేసి తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు సంబరాలు చేసుకున్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా పాల్గొని గాంధీ విగ్రహం కూడలి వద్ద నాయకులతో కలిసి పూలతో ముగ్గులు వేసి, మన రాజధాని మన అమరావతి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆంధ్రుల కలల రాజధాని, ప్రజా రాజధాని అమరావతికి చట్టభద్రత వచ్చిందని జగన్ రెడ్డి ఎన్ని కుతంత్రాలు చేసినా ఆంధ్రుల రాజధాని అమరావతిని ఏమీ చేయలేరని ఆంధ్ర రాష్ట్రం కోసం 33 వేల ఎకరాల భూమిని ఇచ్చిన రైతులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, కుటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న 108 సిబ్బంది





**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** చెట్టు నుండి పడిన వ్యక్తి గాయపడిన సమాచారం తెలియగానే హుటా హుటిన సంఘటన స్థలానికి కాలినడకన చేరుకున్న 108 సిబ్బంది ప్రథమ చికిత్స అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడుతున్నారు. వివరాల్లోనికి వెళితే వై.రామవరం మండలం పి.ఎర్రగొండ పంచాయతీ తాడికోట గ్రామానికి చెందిన చోళ్ళ చిన్నారెడ్డి(20) చెట్టు నుండి పడి తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. రహదారి సౌకర్యం లేకపోవడంతో సుమారు ఐదు కిలోమీటర్ల మేర డోలి కట్టుకొని 108 సిబ్బంది సహకారంతో గ్రామస్తులు అంబులెన్స్ వరకు ఏడు వాగులు దాటుకొని క్షత గాత్రుని మోసుకుని వచ్చారని తెలిపారు. ఆపద కాలంలో ఆదుకునే 108 భవ్య హెల్త్ సర్వీస్ సంస్థ ఎప్పుడు ప్రజల ప్రాణాలు కాపాడే దృక్పథంతో పనిచేస్తుందనడానికి ఇదే నిదర్శనం అని పలువురు కొనియాడుతున్నారు. పైలట్ నవాజ్, ఈఎంటి వెంకట్ గ్రామస్తులు సహకారంతో అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

## సింగారంపాలెంలో జై అమరావతి అంటూ ముగ్గులతో సంబరాలు




**గండేపల్లి, పెన్ పవర్,ఏప్రిల్ 5:** గండేపల్లి మండలం సింగంపాలెం గ్రామం లో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో మన రాజధాని – మన అమరావతి అంటూ గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు, సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షకు ప్రతిరూపమైన అమరావతిని రాష్ట్ర ఏకైక రాజధానిగా స్వాగతిస్తూఈరోజు కాకినాడ జిల్లా జగ్గంపేటనియోజకవర్గం లోగల గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పండుగ వాతావరణం సంబరాలు చేస్తున్నారని ఈ "మన రాజధాని మన అమరావతి"కార్యక్రమంలో అమరావతికి ఘనంగా నీరాజనాలు పలుకుతూ జై జై అమరావతి అంటూ నినాదాలు చేసుకుంటూ సంబరాలు నిర్వహించామని ఆంధ్రప్రదేశ్ స్వర్ణయుగం మళ్ళీ మొదలైంది. అమరావతి అభివృద్ధితోనే మనరాష్ట్రసర్వతోముఖాభివృద్ధి సాధ్యం. అని మోహన్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంఅక్కిన నాగేశ్వరరావు, బోళ్ల సతీష్, కే రమేష్, జి వెంకన్న, బి రవి, దుర్గారావు, వాసు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



**రావులపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 5:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట నియోజకవర్గంలో ఎం.ఈ.ఎఫ్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం ఎం.ఈ.ఎఫ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడెల్లి సురేష్ బాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎం.ఈ.ఎఫ్ అధ్యక్షుడు ఉందుర్తి వీర వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పర్యటించిన ఆయన, బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బాబూ జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను గుర్తుచేశారు.

వ్యవసాయ రంగంలో నూతన పోకడలు తీసుకురావడం, బలమైన రైల్వే విధానానికి పునాది వేయడం, 1971లో రక్షణ మంత్రిగా పాకిస్తాన్‌పై జరిగిన యుద్ధంలో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించడం, దళితుల హక్కుల పరిరక్షణ కోసం రిజర్వేషన్ విధానాన్ని కొనసాగించడం వంటి ఎన్నో సేవలు అందించినట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఎఫ్ కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి చంద్రమల్ల సుధాకర్, నేకూరి రాజేష్, ఓఎన్‌జీసీ అజూస్ సురేష్, యార్లగడ్డ సురేష్, బూర సర్వారాయుడు, యార్లగడ్డ ప్రసాద్, కొమ్మర రవి, చదలవాడ మధు కిరణ్, కొల్లి వెంకటేష్, మెరిసే నిరీక్షణ్ తదితర ఎం.ఈ.ఎఫ్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## పెదశంకర్లపూడిలో ఘనంగా జై అమరావతి సంబరాలు.

-తన ఇంటి ముందు స్వయంగా ముగ్గు వేసి ఆనందం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ.




**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఏప్రిల్ 5:** ఆంధ్రప్రదేశ్ ప్రజా రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందడాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్తిపాడు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో జై అమరావతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. జై అమరావతి సంబరాలను పురస్కరించుకుని పత్తిపాడు మండలం పెద్దశంకర్లపూడిలో ఎమ్మెల్యే ఇంటి ముందు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభా రాజా స్వయంగా ముగ్గు వేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరపుల సత్యప్రభరాజా మాట్లాడుతూ రాజధాని అమరావతికి చట్టబద్ధత లబించడంతో రాష్ట్ర ప్రజలందరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి దేశం మొత్తం బాసటగా నిలవడం ఒక చారిత్రాత్మక విజయం అన్నారు. అమరావతి అభివృద్ధికి ప్రజల పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, రాష్ట్ర భవిష్యత్తుకు ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఈ సందర్భంగా అన్నారు.

## ఏలేశ్వరంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 5:** పట్టణంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జగజ్జీవన్ రామ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్ద వీధిలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాకాడ నాగేశ్వరరావు, రాచర్ల రమేష్ లు మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ఉప ప్రధాని బాధ్యతలు నిర్వహించిన దివంగత నేత బాబు జగజ్జీవన్ రామ్ దళిత జాతికే వన్నెతెచ్చారన్నారు. ఆయన 118 వ జయంతి సందర్భంగా వేడుకలు జరపడం మన కనీస కర్తవ్యం అన్నారు. జాతి ఔన్నత్యం కోసం బాబు జగజ్జీవన్ రామ్ అహర్నిశలో కృషి చేశారన్నారు. భారతదేశానికి నాలుగవ ఉప ప్రధానిగా, కార్మిక శాఖ మంత్రిగా, నీటి పారుదల శాఖ మంత్రిగా, రవాణా కమ్యూనికేషన్ శాఖ మంత్రిగా, ఆహారం వ్యవసాయ శాఖ మంత్రిగా, తంతి తపాలా శాఖామంత్రిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించి అనేకమంది పేదలకు ఉద్యోగ కల్పన చేయడంలో బాబు జగజ్జీవన్ రామ్ సేవలు కొనియాడ దగినవి అన్నారు. ఎన్ని ఉన్నత పదవులు అలంకరించినప్పటికీ నిగర్వి గా పేరు తెచ్చుకున్న ఆయన అందరితో సౌమ్యంగా ఉండేవారన్నారు. జగజ్జీవన్ రామ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి, స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తూ బాబు జగజ్జీవన్ రామ్ ఉన్నతిని పలువురు వక్తలు కీర్తించారు. ఈ కార్యక్రమంలో కాకాడ చక్రవర్తి, గోడత రాజు, రొట్టా వీర్రాజు, కాకాడ రాజ్ కుమార్, నాగరాజు ,నానాజీ ,నాగరాజు, జార్జి, కాకర అర్జున్, నాగేంద్ర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com